కవిరాజ్ ఎన్ ఎన్. సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి.
అజీర్ణము మొదలయినవ్యాధులు నివారించుటకు, స్వస్థత చేకూర్చుటకు దక్కని టానిక్. వరముల బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, వగైరా రోగములకు బాగా పనిచేస్తున్నది
కవిరాజ్
ఎన్.ఎన్. సేన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1, హరిసన్ రోడ్ 5 చిట్ పూర్ రోడ్, కలకత్తా-1.

# ఆంధ్రపత్రిక

ఐరిస్ సిరాలు ఫౌన్ టెన్ కలములకు చాల మంచివి.
RESEARCH CHEMICAL LABORATORIES MADRAS-4 BANGALORE-3
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 153 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 3-9-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

# గోదావరి వరదపల్ల రాజమండ్రికి మళ్లీ ప్రమాదం వచ్చే సూచన

## అణుశక్తి సౌభాగ్యానికే వినియోగపడాలంటే....

### అస్త్రాలను నిషేధిస్తూ ఒప్పందం చేసుకోవాలని కృష్చేవ్ సూచన

### జెనీవా మహాసభ సుస్థిరమైన శాంతికి పునాదులు వేయాలని నెహ్రూ సందేశం

జెనీవా, సెప్టెంబరు 1: అణుశక్తి పరిశ్రమ యావత్తూ మానవజాతి శాంతి సౌభాగ్యాలకే వినియోగం కావాలంటే, అణ్వస్త్రాలను నిషేధిస్తూ ఒప్పందం కుదుర్చుకోవాలని, సోవియట్ ప్రధాన మంత్రి శ్రీ నికితా కృష్చేవ్ ఇవాళ జెనీవాలో శాస్త్రజ్ఞుల మహాసభకు సందేశం పంపుతూ సూచించారు.

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి ఉపయోగం గురించి చర్చించే ఈ మహాసభలో 66 దేశాలకు చెందిన 5 వేల మంది శాస్త్రజ్ఞులు పాల్గొంటున్నారు.

'ఈ మహాసభ సుస్థిరమైన శాంతి, ప్రపంచ రాజ్యాలమధ్య పరస్పర సద్భావం ఏర్పడడానికి పునాదులు నిర్మించడంలో తోడ్పడగలదని ఆశిస్తున్నాను' అంటూ భారతప్రధాని శ్రీ నెహ్రూ తమ సందేశంలో తెలిపారు.

'అణుశక్తిని ఇంకా ఎక్కువ భద్రంగానూ, ఇప్పటి మన ఊహలకు కూడా అందని పద్ధతులలోనూ ఉపయోగించడం కొనసాగించడం [illegible] శాస్త్రజ్ఞులకు తెలుపగలదని [illegible] అన్నారు శ్రీ [illegible] అన్నారు.

అంతర్జాతీయ విజ్ఞాన శాస్త్ర [illegible] శాంతి సహకార రంగంలో, జెనీవాలో సభ మహత్తరమైన సంఘటన అని సోవియట్ ప్రధాని వర్ణించారు. శ్రీ కృష్చేవ్ సందేశంలో ఇంకా ఈ కింద అంశాలున్నాయి:

"అణువిజ్ఞానం, సాంకేతిక శాస్త్రములలో అధునాతనమైన విషయాలను అనుభవాలను వివిధ రాజ్యాలు పరస్పరం తెలుసుకొనడానికి ఈ మహాసభ వల్ల విశేషమైన అవకాశాలు లభిస్తాయి"

"అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వినియోగించి గలగడమన్నది విజ్ఞాన శాస్త్రం సాధించిన ఘన కార్యం. దీనికి నిజంగా చారిత్రిక ప్రాధాన్యం ఉన్నది. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అనేక దేశాలలో శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, వేలాది సామాన్యజనం నిర్విరామంగా కృషి చేయడంవల్లనే, విజ్ఞాన శాస్త్రం సాధించిన ఈ ఘన కార్యాలు మానవ సౌభాగ్యానికి అందుబాటులోకి వచ్చాయి."

"అణ్వస్త్రాలను నిషేధిస్తూ ఒప్పందం కుదుర్చుకొన్నట్లయితే, అన్ని దేశాలు తమ ఆయుధాగారాలనుంచి, ఈ అస్త్రాలను తొలగించి వేసినట్లయితే, అణు విజ్ఞానం, సాంకేతిక రంగాలలో మహకారానికి అవశ్య సామాన్యమైన స్థలికం అవుతుంది! అణు పరిశ్రమశక్తి యావత్తూ మానవజాతి శాంతి సౌభాగ్యానికి వినియోగించడానికి వీలవుతుంది.

అణుశక్తిని కేవలం శాంతి ప్రయోజనాలకు వినియోగించేందుకే, శాస్త్రజ్ఞులు కృషి చేయగలరని, తమ విజ్ఞానాన్ని అనుభవాన్ని పూర్తిగా అందుకోవడమే ఉపయోగించగలరని ఆశిస్తున్నానని శ్రీ కృష్చేవ్ అన్నారు.

### ఐక్ సందేశం

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్ ఈ కింద సందేశం పంపారు.

'ప్రపంచ రాజ్యాలు తమ ప్రజల సంక్షేమంకోసం, విద్యా ఆరోగ్యాభివృద్ధి నిమిత్తం ఏటా ఎంతో డబ్బు ఖర్చుపెడుతున్నాయి. అలర్జు, అంతఃకలహాలు చెలరేగడానికి, ప్రజలదరిద్రతీవ్రం, వ్యాధిపీడన ఇవే కారణాలని అంతా గ్రహించారు గనుక నే, వీటిని నిర్మూలించడానికి ఇంతిగా ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుత దుస్థితిలోనుంచి మానవుణ్ణి ఉద్ధరించడానికి, విజ్ఞానశాస్త్రం ప్రసాదించిన ప్రతిసాధనాన్ని వినియోగించుకోవచ్చు.

"ఇప్పుడు తొలగా, అత్యంతశక్తి పరంపరపై సాధనం మనకు లభించింది. అదే అణుశక్తి."

"ఈ శక్తిని ఇంకా ఎక్కువ భద్రంగా ఇప్పటి మన ఊహకు అందని పద్ధతులలో కూడా ఉపయోగించుకునే విధం

(8 వ పేజీ చూడుడు)

## అణు విద్యుత్ ఉత్పత్తికి ఉపదేశంలో అవకాశాలు

### జెనీవా మహాసభలో డా. భాభా వివరణ

జెనీవా, సెప్టెంబరు 1: ఈ శతాబ్దం ఆఖరుకు, అనుకొన్న ప్రకారం జనాభా 60 కోట్లకు పెరిగినట్లయితే భారత దేశం, ప్రజల అవసరాలు తీర్చేందుకు అణుశక్తిద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసుకోక తప్పదని, నూనె, బొగ్గు, నదీ జలాలు వీటిద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికిడున్న సామర్థ్యాలు సరిపోవని, భారత అణుశక్తి సంస్థాధ్యక్షుడు శ్రీ హెచ్. జె. భాభా ఇవాళ అంతర్జాతీయ శాస్త్రజ్ఞులకు మహాసభలో చెప్పారు.

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి ఉపయోగాన్ని చర్చించేందుకు సమితి అధ్వర్యాన 67 దేశాల శాస్త్రజ్ఞులు 5 వేల మంది ఈ మహాసభలో పాల్గొంటున్నారు.

భారత దేశంలో విద్యుచ్ఛక్తి కార్యక్రమానికి అణుశక్తి ఉపయోగంపరిచి, సాంకేతికంగా జరిపిన పరిశోధనను, డా. భాభా ఈ సభలో తెలియజేశారు.

"త్రీ. వ. 3 వేల సంవత్సరం వచ్చే సరికి భారత జనాభా కనీసం 60 కోటకు పెరుగవచ్చు పారిశ్రామికంగా బాగా పైకివచ్చిన దేశాలలో ప్రస్తుత ప్రమాణాలలో పోల్చిచూస్తే, 3 వేల సంవత్సరం నాటికి కూడా భారత దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సాధనాలు, సాధన సంపత్తి ఇంకా చాలా వెనుకబడే ఉంటాయి. ఈలోగా విద్యుచ్ఛక్తి, బొగ్గు ఉత్పత్తి ధారాళంగా పెరుగుతుందనుకొన్నా చాలదు. దేశంలో ఇంతవరకూ ఉన్న నూనె సంపద తక్కువ. కొత్త నూనె గనులు ఒకవేళ బయటపడ్డా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో ప్రస్తుత పరిస్థితి మారిపోయేటంతకు పెద్దవిగా ఉండవు."

అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికల అవకాశాలు గురించి శ్రీ భాభా ఇలా అన్నారు:

"భారత దేశంలో కావలసినంత థోరియం ఉన్నది. ఇందులో నుంచి యురేనియం తీయవచ్చు. ఇప్పుడే భారత దేశంలో చాలాచోట్ల బొగ్గుతో తీయగల్గే విద్యుచ్ఛక్తి ఖరీదుకు, అణుశక్తితో విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంది. భవిష్యత్ విద్యుత్పత్తి రాణాలకు సంబంధించి చూస్తే, ఈ అవకాశం గురించి స్పష్టంగా పరిశీలించడం జరిగింది.

థోరియం నిల్వలు విశేషంగా ఉండటంచేత, దీర్ఘకాలిక ప్రణాళిక వేసుకొని మొదటి 10 ఏళ్ళలో ఇతోధికంగా పెట్టుబడి పెట్టినట్లయితే, ఆపైన 10 ఏళ్ళలోనూ పెట్టుబడికి ప్రతిఫలం ముడుతుంది. మరో ముఖ్యమైన విషయం. ఈ ప్రణాళికలో ద్వితీయ దశాబ్దం గడచినవెనుక, ప్రతిపాదిత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి రెట్టింపు అవుతుంది. ఇలా రెట్టింపుఅవడం అనంతంగా సాగుతుంది."

"అణుశక్తితో విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి పెట్టవలసిన పెట్టుబడి, బొగ్గుతో విద్యుత్తు ఉత్పత్తికి పెట్టవలసిన పెట్టుబడికన్నా తక్కువే ఉంటుంది."

ఇక 10, 15 ఏళ్లలో అణుశక్తివల్ల భారతదేశం లాభంపొందాలంటే, 100 లక్షల కిలోవాట్ల అణు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి వచ్చే ఏడేళ్ళలోగా అందుకుతగ్గ పెట్టుబడి పెట్టాలి" ఇట్లా చేసినట్లయితే, దేశంలోగలబొగ్గు సంపద, జలసంపద వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోగలిగినా, ఇంకా విద్యుచ్ఛక్తి అభివృద్ధికి వీలుంటుంది."

## శాంతి ప్రయోజనాలకు అణుశక్తి ఉపయోగంలో శిక్షణ

### సోవియట్ ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు: శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: "శాంతి ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించడంలో, ఆ సేకమంది విద్యార్థులకు సోవియట్ ప్రభుత్వం శిక్షణ ఇవ్వనున్నది. కాని ఈ అవకాశాన్ని మనం ఉపయోగించుకోలేదు. యిది ఉన్నతి విద్యలోగాక ప్రాథమిక విషయాలకు సంబంధించిన శిక్షణ గానడమే ఇందుకు కారణం. ఇటువంటి శిక్షణ మనకు అవసరం లేదు" అని ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఇవాళ లోక్ సభలో శ్రీ ఎస్. ఎన్. దాసు ప్రశ్నకు సమాధానం చెప్పారు.

"అయితే ఈ శిక్షణ గురించి, తరు

(4 వ పేజీ చూడుడు)

## కాశీవిశ్వవిద్యాలయం వ్యవహారాలు

### అశోక్ మెహతా సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: లోక్ సభ నుంచి కొంతమంది సభ్యులను వారణాసి విశ్వవిద్యాలయానికి పంపి, ఆ విద్యార్థుల మేలు కోసం సభ కోసం తోందని నచ్చచెప్పించాలని, విశ్వవిద్యాలయంలో సాగుతున్న అవాంతరాలను అంతం చెందించడంకోసం లోక్ సభ ఉద్దేశంకాని, మరియేమీ కాదని ఆ విద్యార్థులకు తెలియజెప్పాలని శ్రీ అశోక్ మెహతా చేసిన సూచన సభలో బహుమంది బలపరిచారు.

శ్రీ మెహతా ఈ సందర్భంలో ఇంకో సూచనకూడా చేశారు. ప్రస్తుతం వున్న విశ్వవిద్యాలయోపాధ్యక్షుణ్ణి తొలగిస్తే, ఈ సమస్య కొంత తేలిక అవుతుందని ఆయన అన్నారు. ఈ సూచనకుగూడా చాలామంది తలవూచారు.

శ్రీ మెహతాకంటె ముందు విద్యామంత్రి డా॥ శ్రీ మాలీ మాట్లాడారు. ఈ విశ్వవిద్యాలయం వ్యవహారాలను తమకు పార్టీలత్యాలతో సంప్రతిపక్షాలు వాడుకుంటున్నాయని, ఆ ప్రతిపక్షాల తాలూకు పెద్దలు తాము అట్లాచేయకతే దంటున్నా ఆరోపణ చేశారు. అంతేకాక, ప్రసుతంవున్న ఉపాధ్యక్షుణ్ణి బలపరిచారు. బిల్లులో పరిశీలక సంఘం చేసిన మార్పులను సమర్థించారు.

## శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

### దుమ్మగూడెం వద్ద మట్టం గంటకు 3 అంగుళాలు పెరుగుదల

### ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు చర్యలు తీసికొన్నట్లు వెల్లడి

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 2: గోదావరి వరదవల్ల రాజమండ్రికీ, ఈ నగరం చుట్టుప్రక్కల ప్రాంతాలకు ప్రమాదంవచ్చే అవకాశం ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి నేడు తెలిపారు. ఈరోజు ఉదయానికి ధవళేశ్వరం ఆనకట్టపై 17.5 అడుగుల నీరు ప్రవహిస్తోందనీ, ఇక్కడ నిమిషానికీ అంగుళం వంతున ఈ ఎత్తు పెరుగుతోందనీ అన్నారు.

కడెంవద్ద గండిపడిన రిజర్వాయరునుండి నీరు ఈ మధ్యాహ్నానికిగాని, రాత్రికిగాని ధవళేశ్వరం చేరవచ్చునని, అయితే దీనివల్ల ప్రమాదం ఏమీ ఉండదనీ అన్నారు. భద్రాచలం, దుమ్మగూడెంలవద్ద గంటకు మూడు అంగుళాల వంతున వరద హెచ్చుతోందన్నారు.

నిన్న గండిపడిన కడెం ప్రాజెక్టు ప్రాంతానికివెళ్ళి, ముఖ్యమంత్రి నిన్న రాత్రి తిరిగివచ్చారు.

గోదావరికి వరద ఉధృతంగా వస్తున్నాయనీ, రాజమండ్రి, నగరం పరిసరప్రాంతాలు వరదనీటిలో మునిగే ప్రమాదం ఉన్నదని నేడు [illegible]

[illegible] ప్రభుత్వం [illegible] ఉన్నదనీ, గోదావరిగట్టు మనకే సంబంధమనీ తెలిసికొనేందుకు కావలసి ఉండకల సిందని పోలీసులకు ఉత్తర్వు జారీచేశారని తెలిపారు. "ఈ మధ్యాహ్నంగానిలేదా ఈ రాత్రిగాని పశ్చిమగండి సైనా, పెద్దగండిసైనా లూడ్డానికి ఇంజనీర్లు, సూపర్వైజర్లుకూడా సిద్ధంగా ఉన్నారు. అవసరమైతే ఈ ప్రాంతాల నుండి ప్రజలను ఖాళీ చేయించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగాఉంది. ఐతే అలాంటి పరిస్థితిరాకుండా భగవంతుడు కాపాడగలడనే విశ్వసిస్తున్నాం" అన్నారాయన.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు. "1958 లో వచ్చిన వరదలు ప్రభుత్వానికీ, ప్రజలకూ ఆశ్చర్యం కలిగించాయి. ఎందువల్లనంటే రాజమండ్రీనగరం, జిల్లాలోని ఇతర ప్రాంతాలు ఒక్కరాత్రిలో వరదలో మునిగిపోయాయి. కాని ఇప్పుడు వరదవల్ల ఎలాంటి ప్రమాదాన్నయినా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగాఉంది. ఆస్తికీ, ప్రాణానికీ ఎలాంటినష్టం కలగకుండా ప్రభుత్వం తగు జాగ్రత్త చర్యలను తీసికొంటుంది. కడెంవద్ద గండిపడిన రిజర్వాయరునుండి వరదనీరు ఈ మధ్యాహ్నానికిగాని, రాత్రికిగాని ధవళేశ్వరప్రాంతం చేరవచ్చు. అయితే దీనివల్ల ప్రమాదం ఏమీ ఉండదు. పైగా దీనివల్ల ఆక్కడి వరదపరిస్థితిలో మార్పు ఏమీరాదు. శీఘ్రమీ మంచి వరదలో ఉండడంవల్ల అధికమైన ప్రమాదం ఉంది. దుమ్మగూడెం, భద్రాచలంవద్ద గంటకు మూడు అంగుళాలవంతున వరద హెచ్చుతోంది."

### భద్రాచలంలో పడవల ప్రయాణం

భద్రాచలం, సెప్టెంబరు 2: భద్రాచలంలో పడవలు, మోటారులాంచీలలో ప్రయాణం చేయవలసివచ్చింది. ఆలయవిధితప్ప మిగిలిన ప్రాంతాలన్నీ నీటిమయ మైనాయి.

### ధవళేశ్వరం ఆనకట్టపై 17.5 అడుగుల నీరు

[illegible] 18 అడుగులవరకూ పొంగుతుందని అనుకొంటున్నారు.

ఆనకట్ట ఎగువన 19 అడుగుల నీటిని ఇప్పటి వరద కట్టలు నిరోధించగలవు.

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు, నీటిపారుదల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు రేపుఉదయం రాజమండ్రి జయలుదేరుతున్నారు.

గోదావరి ప్రాంతంలోని పోలవరం, తదితర పల్లపుగ్రామాలను ఖాళీచేయవలసిందిగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు ఆదేశించారు.

## మంత్రివర్గ అవసర సమావేశం

### కడెంప్రాజెక్టు నష్టం పరిశీలన

["ఆంధ్ర పత్రిక" ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 2: కడెం ప్రాజెక్టునుంచి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, నీటిపారుదల హోకార్యాలశాఖ మంత్రి జె. వి. నరసింగరావు, వంటివ ప్రాంతం నుంచి రెవిన్యూ మంత్రి శ్రీ కళావెంకట్రావు తిరిగివచ్చారు. నేటి ఉదయం కేంద్రమంత్రివర్గ సమావేశంలో మంత్రివర్గ అవసర సమావేశం జరిగింది.

కడెం ప్రాజెక్టుకు జరిగినష్టం వివరాలనూ, అక్కడి ప్రజలకు చేయవలసిన పనిగా ఆ శేషించిన పనులనూ కార్యక్రమాలనూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమావేశంలో చెప్పారు. ఇంకా ఇట్లా వివరించారు: కడెంవద్ద రిజర్వాయరుకు గండిపడేముందు సుమారు 3½ దుక్కుల వాన కురిసింది. వరదల కారణంగా కాలవ ఒక వైపు కట్ట సుమారు 1500 అడుగులూ, రెండోవైపు దాదాపు 500 అడుగుల కట్ట కొట్టుకు పోయినవి. అదిలాబాదు-నిర్మల్ మధ్య ట్రంక్ రోడ్డుకు చాలాచోట్ల గండ్లు పడినందున అదిలాబాదులోని జిల్లా అధికారులు ప్రాజెక్టు ప్రాంతానికి వరాలంలో వెళ్ళి ప్రజలకు సహాయంచేసే పిలుపే లేకపోయినది. గండిపడిన వార్తరాగానే చాలామంది దనిపోయి ఉంటారని అనుకున్నాము. నిజామాబాదు నుంచి ఒకడాక్టరునూ, మందులనూ పంపించారు. రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎమ్. టి. రాజు, ఇద్దరు ప్రధాన ఇంజనీర్లూ, నీటిపారుదల హోకార్యాలశాఖ మంత్రీ, నిజామాబాదునుంచి జిల్లా అధికారులూ అక్కడికి వెళ్లారు. వరద వస్తుందని ఒకరోజు ముందుగానే అనుకున్నారు; పరిస్థితిని అక్కడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జాగ్ర

(5 వ పుట చూడుడు)

## సరిహద్దు చర్చల వైఫల్యం

### తనకు తెలియదని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: కరాచీలో సరిహద్దు సమస్యపై జరుగుతున్న భారత, పాకిస్తాన్ ప్రభుత్వాల కార్యదర్శుల సంప్రదింపులు విఫలమైనట్లు తమకు సమాచారం ఏమీ అందలేదని రాజ్యసభలో నేడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ చర్చలనుగురించి ప్రభుత్వానికి ఒకటి, రెండు నివేదికలు అందాయనీ, నిన్నటి సమావేశాన్నిగురించిన నివేదిక అందలేదనీ ఆయన తెలిపారు.

సంప్రదింపులు విఫలమైనట్లు పాకిస్తాన్ ప్రధానిచేసిన ప్రకటనగురించి సభ్యులు అడుగగా, "అది ఆయనచేసిన ప్రకటనమాత్రమే. ఈ విషయమై మాకు సమాచారం ఏమీ అందలేదు" అన్నారు.

### బొంబాయికి ఒకే ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం

బొంబాయి, సెప్టెంబరు 1: బొంబాయి రాష్ట్రానికంతటికీ ఒక ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని ఏర్పాటు చేయాలనే ముంబాయిలోని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఏకగ్రీవంగా [illegible] తీర్మానించింది. [illegible] లోనే ఆమోదించాయి. అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఈ సూచనను ఆమోదించగానే ఇది అమలులోనికి వస్తుంది.

## జాతీయ ప్రాతిపదికపై ఆహారసమస్యా పరిష్కారం

### వివిధ రాజకీయ పక్షాలకు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: ఆహార సమస్యను జాతీయ ప్రాతిపదికపై పరిశీలించాలనీ, దీని పరిష్కారానికి సహకరించాలనీ, వివిధరాజకీయ పక్షాలకూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేడు విజ్ఞప్తిచేసింది.

పార్లమెంటు పార్టీ సమావేశంలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానాన్ని నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

వచ్చే శుక్రవారంనుంచి ధాన్యం గిడ్డంగులపై "శాంతియుత దాడులు" జరపాలని ఉత్తరప్రదేశ్ ప్రజాసోషలిస్టుపార్టీ చేసిన నిర్ణయాన్ని ప్రస్తావించి, ఈ తీర్మానంలో ఇలా పేర్కొన్నారు: ఇందువల్ల పరిస్థితి మరీ అధ్వాన్నం కావుంది. ప్రజలకందరకూ సంబంధించిన సమస్యను సహకారంతో పరిష్కరించుకోవలసిన కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది."

ప్రజాసోషలిస్టుపార్టీ చర్య "దురదృష్ట కరమైనది"గా శ్రీ నెహ్రూ పేర్కొని, "ఆహారం జాతీయసమస్య [illegible] కలిసికోవలసిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. ధరల తగ్గుదలకు వర్తకులు తగు చర్యలు తీసికొనకపోతే, ప్రభుత్వమే ఇందుకు అవసరమైన చర్యలను తీసుకోవలసి వస్తుందని తీర్మానం హెచ్చరిస్తోంది.

నిందులకు అతిశుల తగ్గింపుకంటి పొదుపు చర్యలను తీసుకోవలసి ఉన్నదనికూడా ఈ తీర్మానం స్పష్టం చేసింది.

ఈ సమావేశంలో ఆహార శాఖ మంత్రి శ్రీ జైసింహా పాల్గొన్నారు. కాని ఆయన ప్రసంగించలేదు. చాలామంది సభ్యులు ఆహారోత్పత్తి కార్యక్రమాల అమలుపై ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజల ఉత్సాహాన్నీ, ఉత్తేజాన్నీ కలుగచేసేవారు వ్యవసాయ శాఖను నిర్వహించాలని ఒక సభ్యుడు [illegible] సూచించారు.

[illegible] నియంత్రణను తీసివేయాలని శ్రీ మహావీర్ త్యాగి కోరారు. టి. కృష్ణమాచారి, ప్రభృతులు మాట్లాడారు.

అంతకుముందు శ్రీ నెహ్రూ మాట్లాడుతూ ఆహార సమస్య జాతీయ సమస్య అని దీని పరిష్కారానికి అన్ని రాజకీయ పక్షాలు సహకరించి కృషి చేయాలని అన్నారు.

తుండుల కాంగ్రెస్ సంఘాలతోను వర్తకులతోను ప్రజలతోను స్థానికాధికారులతోను సన్నిహిత సంబంధాలను ముఖ్యంగా కాంగ్రెస్ వారు ఏర్పాటు చేసికొని ధరలు తగ్గేటట్లు చూడాలని హెచ్చరించారు. పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్ సభ్యులు ఇందుకు తమ తమ నియోజకవర్గాలలో పర్యటించాలని ఆయన సూచించారు.

"అధికోత్పత్తి వంటి ప్రాథమిక విషయాలకు బదులు తక్షణ సమస్యలను పరిశీలించవలసి ఉంది. తక్షణ సమస్య అధిక ధరలు ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్ లో ఈధరలు. చాలా హెచ్చుగా ఉన్నాయి. ఈ హెచ్చుధరలకు కారణం ఏమీ కనుపించడంలేదు. వరదవల్లా వర్షాభావం వల్లా చాలా నష్టం కలిగినా దేశంలో ఉన్న ఆహారధాన్యాలు దుబారా చేయకపోతే ప్రజలకు సరిపోతాయి. దేశంలో వేలకువేలు చొప్పున లాభాలను ప్రభుత్వం తెలిపింది. ఈ హెచ్చుధరలకు కారణాలు కొంతవరకూ కృత్రిమమైనవే. దీనిని ఎదుర్కొనవలసి ఉంది." అన్నారు శ్రీ నెహ్రూ.

ఈ తీర్మానంలో పది విషయాలను పేర్కొన్నారు. "ఉత్తరప్రదేశ్ లోను ఇతర ప్రదేశాలలోను ప్రస్తుత అధికధరలకు, అసలు పరిస్థితికీ సంబంధంలేదు. దేశంలో ప్రజల కందరికీ సరిపోయే ధాన్యాలు ఇప్పుడున్నాయి. అయితే ఈ సమస్యను సహకారంతో పరిష్కరించాలి. ఏ సమస్యకైనా ప్రజా సహకారం అవసరం. వీరి సహకారాన్ని కాంగ్రెసువాదులు పొందాలి. చాకదుకానాలలో తక్కువ ధరలకుకొని, వాటిని ఎక్కువ ధరలకు మరోచోట అమ్మే వ్యక్తులను పట్టుకొని, అధికారులకు అప్పగించాలి. ధాన్యాలను నిల్వచేయకుండా, మార్కెట్ కు తీసుకురావలసిందని రైతులను కోరాలి. ముఖ్యంగా ఆహారధాన్యాలను పొదుపుగా వాడాలి. విందులను ఆహ్వానితులను పరిమితంచేయాలి" అని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

### పార్లమెంటు ఎదుట ప్రదర్శనలు

ఆహార ధాన్యాల అధికధరలను తగింపేందుకు తక్షణమే చర్యలు తీసికోకా

(5 వ పేజీ చూడుడు)

## సరిహద్దు సమస్యపై సంప్రదింపులు వైఫల్యం

### పాకిస్తాన్ ప్రధాని ప్రకటన

కరాచీ, సెప్టెంబరు 1: సరిహద్దు సమస్యపై భారత, పాకిస్తాన్ కార్యదర్శులు ఇక్కడ జరుపుతున్న సంప్రదింపులు పూర్తిగా విఫలమయ్యాయని పాకిస్తాన్ జాతీయ శాసనసభలో ప్రధాన మంత్రి నూన్ ప్రకటించారు.

ఈయన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి భారత ప్రతినిధివర్గానికి చెందినవారు అంగీకరించలేదు. కాని తిరిగి రేపు సంప్రదింపులు సాగుతాయని చెప్పడించారు.

నేటి సంప్రదింపుల అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రకటనలో రేపు ఈ చర్చలు సాగుతాయన్న ప్రస్తావన లేదు. నేడు ఉభయదేశాల ప్రతినిధివర్గాలు ఉదయం, మధ్యాహ్నం సమావేశం అయ్యాయని మాత్రం పేర్కొన్నారు.

భారతప్రతినిధివర్గానికి కరాచీలోని శాశ్వతభారత హైకమీషనరు శ్రీ యస్. యన్. మిశ్రా నేటి రాత్రి విందుచేశారు.

### తుకెర్ గ్రాం ఆక్రమణపై కార్యదర్శుల చర్చ

షిల్లాంగ్, సెప్టెంబరు 1: తుకెర్ గ్రాం ఇంకా పాకిస్తాన్ ఆక్రమణలోనే ఉన్నదనీ, ఈ విషయాన్ని కరాచీలో జరుగుతున్న ఉభయప్రభుత్వాల కార్యదర్శుల సమావేశంలో చర్చిస్తారనీ అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతూ అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలాప్రసాద్ చాలిహా చెప్పడించారు.

పాకిస్తానీ సైనికుల కాల్పులకు గురియైనవారికి ప్రభుత్వం చేస్తున్న సహాయదర్శనాలను ఆయన వివరించారు.

### అమీన్ గాంలో నూనె పరిశుద్ధి కేంద్రం

పడిలక్షలటన్నుల నూనెను పరిశుద్ధి చేసే కర్మాగారాన్ని అమీన్ గాంలో ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందనీ, ప్రారంభంలో ఇక్కడ 7½ లక్షల నూనె పరిశుద్ధికోసల నీ ప్రణాళికాశాఖామంత్రి శ్రీ తిపాటీ ధి తెలిపారు. నూనెగనుల నుండి ఈ కర్మాగారానికి అవసరమైన నూనె గొట్టాన్ని అస్సాం నూనె కంపెనీ నిర్మిస్తుందనీ, నూనె పరిశుద్ధికర్మాగారాన్ని గుజేనియా ప్రభుత్వసహాయంతో నెలకొల్పుతారనీ కూడా ఆయన చెప్పడించారు.

## అణు విద్యుత్ ఉత్పత్తికి ఉపదేశంలో అవకాశాలు

### జెనీవా మహాసభలో డా. భాభా వివరణ

జెనీవా, సెప్టెంబరు 1: ఈ శతాబ్దం ఆఖరుకు, అనుకొన్న ప్రకారం జనాభా 60 కోట్లకు పెరిగినట్లయితే భారత దేశం, ప్రజల అవసరాలు తీర్చేందుకు అణుశక్తిద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసుకోక తప్పదని, నూనె, బొగ్గు, నదీ జలాలు వీటిద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికిడున్న సామర్థ్యాలు సరిపోవని, భారత అణుశక్తి సంస్థాధ్యక్షుడు శ్రీ హెచ్. జె. భాభా ఇవాళ అంతర్జాతీయ శాస్త్రజ్ఞులకు మహాసభలో చెప్పారు.

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి ఉపయోగాన్ని చర్చించేందుకు సమితి అధ్వర్యాన 67 దేశాల శాస్త్రజ్ఞులు 5 వేల మంది ఈ మహాసభలో పాల్గొంటున్నారు.

భారత దేశంలో విద్యుచ్ఛక్తి కార్యక్రమానికి అణుశక్తి ఉపయోగంపరిచి, సాంకేతికంగా జరిపిన పరిశోధనను, డా. భాభా ఈ సభలో తెలియజేశారు.

"త్రీ. వ. 3 వేల సంవత్సరం వచ్చే సరికి భారత జనాభా కనీసం 60 కోటకు పెరుగవచ్చు పారిశ్రామికంగా బాగా పైకివచ్చిన దేశాలలో ప్రస్తుత ప్రమాణాలలో పోల్చిచూస్తే, 3 వేల సంవత్సరం నాటికి కూడా భారత దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సాధనాలు, సాధన సంపత్తి ఇంకా చాలా వెనుకబడే ఉంటాయి. ఈలోగా విద్యుచ్ఛక్తి, బొగ్గు ఉత్పత్తి ధారాళంగా పెరుగుతుందనుకొన్నా చాలదు. దేశంలో ఇంతవరకూ ఉన్న నూనె సంపద తక్కువ. కొత్త నూనె గనులు ఒకవేళ బయటపడ్డా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో ప్రస్తుత పరిస్థితి మారిపోయేటంతకు పెద్దవిగా ఉండవు."

అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికల అవకాశాలు గురించి శ్రీ భాభా ఇలా అన్నారు:

"భారత దేశంలో కావలసినంత థోరియం ఉన్నది. ఇందులో నుంచి యురేనియం తీయవచ్చు. ఇప్పుడే భారత దేశంలో చాలాచోట్ల బొగ్గుతో తీయగల్గే విద్యుచ్ఛక్తి ఖరీదుకు, అణుశక్తితో విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి అవకాశం

శ్రీమతి కాత్రగడ్డ విజయలక్ష్మీదేవి, యమ్. యస్. సి. అలబామా (అమెరికా) విశ్వవిద్యాలయంలో పరిశోధనల నిమిత్తం ఇటీవల వెళ్ళారు.

## హైదరాబాదు వార్తలు

హైదరాబాద్, సెప్టెంబరు 1: ప్రజల సమస్యలను తెలుసుకునేందుకుగాను శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ సెప్టెంబరులో ఖమ్మం నియోజకవర్గంలో పాదయాత్ర జరుపనున్నారు. అంతేగాక ప్రజలు తమ ఇబ్బందులను తెలుపుకొనేందుకు నియోజక వర్గంలో ఒక కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయదలచారు.

* * *

నిన్న రాజ్‌భవనం వద్ద గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, శ్రీమతి జానకి కుమారి హెడా, మాలానా దలీపుల్ హుస్సేనీ, బాబా సేవాదాసు మరి కలుగురిని కలుసుకున్నారు.

* * *

ఆంధ్రప్రదేశ్ ధాన్యాలు, విత్తనాల వర్తకుల సంఘం పథి సెప్టెంబరు 18, 14 తేదీలలో హైదరాబాదులో జరుగు జరుగుతుంది. మహాసభ ఏర్పాటుకు శ్రీ కొనిజేటి మల్లయ్య అధ్యక్షుడుగా, శ్రీనరేంద్రదత్ కార్యదర్శిగా ఆహ్వాన సంఘం ఏర్పడింది.

* * *

నిజాంబాదు నగర పాలక సంఘం 8 వ తేదీ సా॥ 4 గంటలకు సమావేశ మౌతుంది.

* * *

నిజాంబాదు నగర పాలక సంఘం ప్రాంతంలో జాలైలో 769 జననాలు, 167 మరణాలు సంభవించాయి.

* * *

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమితి అధ్యక్షుడు, కార్యదర్శులుగ వరసగా శ్రీ వి. పి. రాఘవాచారి, శ్రీ కె. రామచంద్రారెడ్డి పోటీ లేకుండా ఎన్నికైనారు.

## తెనాలి తపాలా ఉద్యోగుల సంఘం అభ్యర్థన

తెనాలి, ఆగస్టు 30: [illegible]

[illegible] ఉద్యోగులు, [illegible] పరిశీలనలో నిమిత్తం తీసుకొని చెయ్యాలని, ప్రస్తుతం హెల్త్ పథకంగను, గుర్తింపుకార్డు జన్మదినోత్సవానికి ఇస్తున్న సెలవలకు బదులుగా శనివారాలకి, విజయవాడ పదిరోజు సెలవలు ఇవ్వాలని, ఈ పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయాన్ని పేరొక పెద్దభవనంలోకి మార్చాలని మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

సంఘ మూడవ కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు-శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తి; ఉపాధ్యక్షులు-శ్రీ యు లు లు పి. అయ్యన్న, డి. గురుసాధరావు; కార్యదర్శి, శ్రీ ఎస్. కృష్ణమూర్తి; సహాయ కార్యదర్శులు శ్రీయుతులు జి. వెంకటేశ్వర్లు, కె. లక్ష్మీనారాయణ; ప్రచార కార్యదర్శి శ్రీ వి. పూర్ణచంద్రరావు; కోశాధికారి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం; సహాయ కోశాధికారి శ్రీ ఎ. సుబ్బారావు. (స్వ. వి.)

## కోరుకొల్లులో విశాల పరపతిసంఘం

### శ్రీ రామణయ్యనాయుడుచే ప్రారంభోత్సవం

కోరుకొల్లు, ఆగస్టు 28: కలిదిండి అభివృద్ధి కేంద్రం అధ్వర్యాన ఇక్కడ ఏర్పాటయిన విశాల సహకార పరపతి సంఘానికి నిన్న కాసనసభ్యుడు శ్రీ కొల్లి పర వెంకటరమణయ్యనాయుడు ప్రారంభోత్సవం జరిపారు.

సభకు కాసనసభ్యుడు శ్రీ కమ్మిల అప్పారావు అధ్యక్షత వహించారు. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎ. బాలకాగన్న సహకార పరపతి కాన్ని ఎగురవేశారు. శ్రీ రామణయ్యనాయుడు మాట్లాడుతూ, మన దేశంలో ప్రస్తుతం అదాయంకంటే వ్యయం అధికంగా కనిపిస్తున్నదనీ, గ్రామీణులు కష్టపడి పనిచేసి ఆహారోత్పత్తిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులు శ్రీ సూర్యనారాయణగారి సహాయంతో రు 14 వేలు పోగుచేసి సంఘాన్ని ఏర్పరచుకున్నందుకు ఆయన అభినందనలు తెలియజేశారు.

సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు ప్రసంగిస్తూ సంఘ పురోభివృద్ధి ప్రజలందరి మీద ఆధారపడి ఉందన్నారు. సంఘ పాలకవర్గానికి శ్రీ సి. వెంకయ్యను అధ్యక్షుడుగాను, శ్రీ సి. సుబ్బారావును ఉపాధ్యక్షుడుగాను, శ్రీయుతులు ఉ. సత్యనారాయణ; చ. సీతయ్య; జ.సీతారామయ్య; కే. గంగరాజు; బ. గంగరాజు; చ. సుబ్బారావు; బం. అప్పలస్వామి; న. సత్యనారాయణ; చ. వెంకయ్య డైరెక్టర్లుగాను నియమించామనీ, వీరు మూడు ఏళ్ళు అధికారంలో వుంటారనీ ఆయన తెల్పారు. కోరుకొల్లు, అవనూరు గ్రామాల సహకార సంఘాలను విశాల సహకార పరపతిసంఘంలో విలీనం చేస్తున్నట్టు చెప్పారు.

కోరుకొల్లు సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ నుడిపాటి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, యీ గ్రామంలో 1916 సం॥లో సంఘాన్ని స్థాపించారనీ, 1918 సం॥నుండి ఆ సంఘానికి తాను అధ్యక్షుడుగా ఉంటూ యింతవరకు సేవ చేశామనీ తెల్పారు.

శ్రీ కె. అప్పారావు తమ ఉపన్యాసంలో శ్రీ సూర్యనారాయణగారు చేసిన ప్రజా సేవను కొనియాడారు. బ్యాంకు స్థాపనకు కలిదిండి అభివృద్ధి కేంద్రం ఉద్యోగులు, ప్రజలు కలిసి కృషి చేసినందుకు వారిని అభినందించారు. అనంతరం కేంద్ర బ్యాంకు డైరెక్టర్ల సమావేశం శ్రీ రామయ్య అధ్యక్షతన జరిగింది.

## కాంగ్రెసును పటిష్టం చేసే మార్గం

### శ్రీ పిడతల రంగారెడ్డి సూచన

ఒంగోలు, ఆగస్టు 29: కాంగ్రెసు సంస్థను పటిష్టం చేసేందుకు కార్యకర్తలు ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెట్టుకోవాలనీ, జీతానికి సేవ చేసే సంబంధంలో హెచ్చు తగ్గులను నిర్మూలించి పని చెయ్యాలనీ, ప్రకాశం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి 26 వ తేదీన ఇక్కడ జరిగిన జిల్లా రాజకీయ అధ్యక్షులను ఏర్పాటైన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ రంగారెడ్డికి పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు రోండా నారపరెడ్డి, వి. సి. కేశవరావు, పట్టణ, తాలూకా కాంగ్రెసు సంఘాల సభ్యులు స్వాగతం చెప్పారు.

శ్రీ రంగారెడ్డి తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు: "ఈ జాతీయ కాంగ్రెసు కార్యకర్తలలో ఉత్సాహం ఉన్నదికాని, వీరు చేసే సేవమాత్రం అంత తృప్తికరంగా లేదు. ప్రజలకు కాంగ్రెసు సంస్థపై నాసు భూతి, విశ్వాసం తొలగలేదు. కాని కార్యకర్తలు విరితో సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవటం అవసరం. అప్పుడే మరొక రాజకీయ పక్షానికి అవకాశం ఉండకుండా పోతుంది."

"కార్యకర్తలు ప్రజలకు దగ్గరగా ఉండాలనే సంకల్పంతోనే మండల సంఘాలను ఏర్పాటు చేయటం జరిగింది. సంస్థలో కొత్త సభ్యులను చేర్చ కార్యక్రమం నిజాయితీతో జరగాలి. ఎవరో ఒకరే కొంతమంది సభ్యులను చేర్చినటుగా చెప్పి డబ్బు కాటరాదు. పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు తమతమ నియోజకవర్గాలలో ప్రజల అవసరాలేమిటో తెలుసుకుని, మండల కాంగ్రెసు సంఘాలచేత తీర్మానాలు చేయించాలి!"

"దేశంలో ఆహారోత్పత్తిని అధికం చెయ్యటానికి కోట్లకొలదీ రూపాయల వ్యయంతో అనేక ప్రాజెక్టులను నిర్మించుకుంటున్నాం. కాని కొన్ని చోట్ల నీటి పారుదల సౌకర్యాలు సిద్ధంగా ఉన్నా రైతులు వాటిని వినియోగించుకోటంలేదు. ద్వితీయ ప్రణాళికక్రింద ఎలాంటి అభివృద్ధి పనులు జరుగనున్నవో, ఆహారోత్పత్తిని అధికం చేయటంకోసం ఏ ఏ పథకాలు లభించగలవో రైతులకు వివరించవలసిన బాధ్యత ప్రతి కాంగ్రెసు కార్యకర్తపైనా ఉన్నది."

[illegible] శ్రీ సంజీవయ్య అధ్యక్షతన సమావేశం మొదలైన తరువాత [illegible] కాంగ్రెసును శ్రీ కామరాజ్ నిర్వహించేందుకు లూ దిగువ వారిని మండల కాంగ్రెసు సలహాసభ్యులుగా నియమించారు. మేకాకోటిరెడ్డి, దామర్ల రమాకాంతరావు, గుజ్జుల గంగాధరరెడ్డి, ధార్మిక రత్నం, కె. వి. సుబ్బయ్యచౌదరి, అన్నె సంజీవయ్య, వసమా కృష్ణమూర్తి, దామర్ల శాతయ్య, కాండ్రు ఆదిశేషు, శేషగిరం లక్ష్మీనారాయణ, పుడతా వీరాస్వామి, దామర్ల నాగభూషణం, యం. ఎ. అల్లాంసాహెబు, దామర్ల మూర్తం జేయులు, పక్కాల రంగరావు సుబ్బాచార్యులు గార్లు.

## మారుటేరు

శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణచేసిన సందర్భంలో శ్రీ తోలేటి సత్యనారాయణకు హైస్కూలు ఉపాధ్యాయ బృందం శ్రీ సూరెళ్ళ సత్యనారాయణ అధ్యక్షతను విడ్కోలిచ్చారు. అల్పాహార విందు చేసి, వారి సేవను కొనియాడుతూ జ్ఞాపికపత్రము బహూకరించారు.

* * *

మండల కాంగ్రెసు సంఘము పెనుగలకొండా రెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై తెలుగు శాలాశాలా బంజరు భూములు లేనందున, ఈ తాలూకాలోని పేద వారికి కనకపురం, భీమవరం తాలూకాలలో ఉన్న బంజరు భూములు ఇప్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. నరసాపురం మెయిన్ కాలువకు మూడుచోట్ల పడ్డ మున్న వంతెన ఇటుకై, బర్మా, బస్సుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నందున ఈ వంతెనను వెడల్పుచేసి, పునర్నిర్మింప జేయవలసినదిగా ప్రభుత్వమును కోరారు.

## రాష్ట్రవార్తలు

### రాయదుర్గం

సినిమా ప్రేక్షకసంఘం అధ్వర్యాన సభ జరిగినది. వాహిని ప్రతినిధి శ్రీ డి. వి. తమణ ముడిఫిల్మును విశేషించుచుండ మూలాన ఫిల్మ్ పరిశ్రమలో చాలా మంది నిరుద్యోగానికి గురి అగుచున్నారనీ, భారతి పరిశ్రమలలో, రెండవ సౌకర్యం అందుకున్న ఫిల్మ్ పరిశ్రమ జబ్బుపడ్డదంటే, ప్రభుత్వ ఆదాయం మేమంటుపడుతుందనీ, అందువల్ల ముడి ఫిల్మ్ భారతదేశంలో తయారయ్యే వరకు, ఇతర దేశాలనుండి పిటిని ఎలాంటి ఆటంకాలులేక తెప్పించుట చేసుకోవలే అవకాశమివ్వాలని సూచించారు. శ్రీ చింతనూరు పాపరాజులు అధ్యక్షత వహించారు. శ్రీ నిప్పాణి సంతకాలు తీసుకున్నారు.

### భీమవరం

"భక్తిభావ తరంగిణి" గ్రంథాన్ని ఆగస్టు 29 వ తారీకున జరిగింది. శ్రీ ఇ. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. కవయిత్రి కీ. శే. శ్రీమతి టి. లక్ష్మీసరస్వమాంబ రచనా సామర్థ్యాన్ని ప్రశంసిస్తూ శ్రీయుతులు కె. నాగభూషణం, జి. జగన్నాథరాజు, పి. యస్. యస్. శర్మ, సీతారామస్వామి, ఎ. సూర్యనారాణ, పి. జోగయ్య, యస్. శేషారావు పంతులు మాట్లాడారు. సరళ శైలిలో పద్యాలు పాటలు, వ్రాసినందుకు అభినందించారు. సూర్యనారాయణ, శ్రీ కె. వీరదాసు బాగపరిచారు, వాటిని గానం చేశారు. శ్రీ జ. వెంకయ్యనాయుడు పాఠుల తిరపున గ్రంథాన్ని స్వీకరించారు. రచయిత్రి కుమారుడు శ్రీ టి. జగన్నాథరావు వందనమర్పించారు.

### కడప

మహిళలకు ఒకవృత్తి శిక్షణ కేంద్రాని ఆగస్టు 27 వ స్థాపించారు. మహిళా సంక్షేమశాఖ సహకారోద్యోగిని ప్రారంభోత్సవం చేశారు.

* * *

చిన్న మొత్తాల పొదుపుఉద్యమం సందర్భంలో ఉద్యోగుల సమావేశం జరిగింది. రిజర్వ్ బ్యాంకు ద్వితీయ పథ్యుడు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ నిధి మొత్తాన్ని మించి నిధులు వసూలు చేసేందుకు ఉద్యోగుల సిబ్బంది, కీలక పాత్రధారులను ప్రశంసించారు. కలెక్టరు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి ఇంతవరకు జరిగిన కృషిని వివరించారు. ఈ [illegible] "[illegible] కార్యకర్త [illegible]

[illegible] కాంగ్రెసు సంఘం శ్రీ [illegible] సమావేశమై [illegible] కాంగ్రెసును శ్రీ కామరాజ్ నిర్వహించేందుకు లూ దిగువ వారిని మండల కాంగ్రెసు సలహాసభ్యులుగా నియమించారు. మేకాకోటిరెడ్డి, దామర్ల రమాకాంతరావు, గుజ్జుల గంగాధరరెడ్డి, ధార్మిక రత్నం, కె. వి. సుబ్బయ్యచౌదరి, అన్నె సంజీవయ్య, వసమా కృష్ణమూర్తి, దామర్ల శాతయ్య, కాండ్రు ఆదిశేషు, శేషగిరం లక్ష్మీనారాయణ, పుడతా వీరాస్వామి, దామర్ల నాగభూషణం, యం. ఎ. అల్లాంసాహెబు, దామర్ల మూర్తం జేయులు, పక్కాల రంగరావు సుబ్బాచార్యులు గార్లు.

### మారుటేరు

శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణచేసిన సందర్భంలో శ్రీ తోలేటి సత్యనారాయణకు హైస్కూలు ఉపాధ్యాయ బృందం శ్రీ సూరెళ్ళ సత్యనారాయణ అధ్యక్షతను విడ్కోలిచ్చారు. అల్పాహార విందు చేసి, వారి సేవను కొనియాడుతూ జ్ఞాపికపత్రము బహూకరించారు.

* * *

మండల కాంగ్రెసు సంఘము పెనుగలకొండా రెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై తెలుగు శాలాశాలా బంజరు భూములు లేనందున, ఈ తాలూకాలోని పేద వారికి కనకపురం, భీమవరం తాలూకాలలో ఉన్న బంజరు భూములు ఇప్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. నరసాపురం మెయిన్ కాలువకు మూడుచోట్ల పడ్డ మున్న వంతెన ఇటుకై, బర్మా, బస్సుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నందున ఈ వంతెనను వెడల్పుచేసి, పునర్నిర్మింప జేయవలసినదిగా ప్రభుత్వమును కోరారు.

### శ్రీ కౌకుంతం

శ్రీ భగవాన్ రమణ మహర్షులవారి శిష్యులు, ఇనమడుగు శ్రీ సత్యానందాశ్రమం, విశాఖపట్నం విశ్వవిహారి స్థాపకులవగు శ్రీ సత్యానంద మహర్షులవారు వారం రోజులుగా గీతానుందిరంలో "గీతారహస్యము" గురించి ఉపన్యసించారు. పాండురులో దివ్యజ్ఞాన సమాజ భవనంలో శ్రీ సత్యానందమహర్షులవారు జాతకాలు శ్రీమత్స్యపురాణము గూర్చి ఉపన్యసించారు. వంశాచారి శ్రీ అన్నయ్యలు శ్రీ పాతిశెట్టి సూర్యం, దివ్యజ్ఞానసమాజం అధ్యక్షులు శ్రీ పమ్మన సూర్యం, దివ్యజ్ఞాన సమాజ కార్యదర్శి శ్రీ గంటి భోగయ్య పాల్గొనులుగాట్లు శ్రీ స్వామిజీకి రు. 200 బహూకరించారు. శ్రీ స్వామిజీ 'వేదాంత సాహిత్యం' గంటి వెంకటకృష్ణమూర్తులుగారు ఆహ్వాన గురించి ఉపన్యసించారు.

### అమలాపురం

సుమారు 34 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘ బ్రహ్మశ్రీ పేరి సుబ్రహ్మణ్యయ్యగారి షష్టిపూర్తి ఉత్సవం నిర్వహించడానికి శ్రీ జె. వి. బి. కామర్సు అధ్యాపకులూ, మంతా సుబ్బారావు సంయుక్త కార్యదర్శిగా ఒక సంఘం ఏర్పాటైనది.

### ప్రొద్దుటూరు

పట్టణ పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్లు శ్రీయుతులు వి. వి. శాస్త్రి, బి. జయరాం, సంజీవ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ యల్. పంజీకరెడ్డి పట్టణంలో నడింపల్లి లో జాడిచేసి, కొందరి యిళ్ళు సోదా చేసి 34 గ్యాలన్ల దొంగసారాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో ముగురిని అరెస్టుచేసి సెకండు క్లాసు మేజిస్ట్రేటుకోర్టులో అభియోగం దాఖలు చేశారు.

### వీరులపాడు

కంచికచర్ల అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన ప్రజల సహకారంతో ఆగస్టు 25 వ తేదీన పశు వైద్య ప్రథమ చికిత్సా కేంద్రం ప్రారంభించారు. శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ జండా ప్రతిష్ఠాపన కావించారు. చాపా సుబ్బారావు అధ్యక్షతన వహించారు. శ్రీ పి. శ్రీరామకాంతిరెడ్డి చికిత్సాకేంద్రమును ప్రారంభించారు. ప్రజలు యీ విషయంలో చేసిన కృషిని, సహకారాన్ని ప్రశంసించారు. సాంఘిక విద్యా నిర్వాహకులు, శ్రీ జి. పి. రాజు, శ్రీ వాసిరెడ్డి సూర్యనారాయణ పశు సంవర్ధన విషయాలు ముచ్చటించారు.

### నిడుబ్రోలు

పి. బి. యస్. కళాశాల విద్యార్థి సంఘం, సాహిత్య సంఘం, నాటక సమితి, సాంఘిక సమితి, ప్రారంభోత్సవం గతనెల 28 సాయంత్రం జరిగినది. శ్రీ సురం వెంకట సుబ్బరామయ్య అధ్యక్షతన వహించారు. శ్రీమతి టి. వసుంధరాదేవి ప్రారంభోత్సవం జరిపారు. సభాధ్యక్షులు తిమతోలిపలుకులో ప్రధాన అతిథి శ్రీమతి టి. వసుంధరాదేవిని పరిచయం చేశారు. శ్రీమతి టి. వసుంధరాదేవి ఉపన్యసిస్తూ నేడు విశ్వవిద్యాలయాలు అనుసరిస్తున్న నూతన విద్యావిధాన ప్రాశస్త్యమును విపులముగా వర్ణించారు. విద్యార్థులు కేవలం పుస్తకజ్ఞానంతోనే తృప్తి చెందక ప్రాయోగిక విషయ పరిజ్ఞానమునుకూడ పొందవలసిన ఆవశ్యకత కొట్టి [illegible]

[illegible] సత్యనారాయణ, శ్రీ గోలి సుబ్బారావు, ఉపన్యసించారు. శ్రీ జాగరంపు సత్యనారాయణ వందనమర్పించారు.

### బి. అగ్రహారం

ప్రాథమిక పాఠశాల భవనానికి శాసనసభ్యులు శ్రీ కె. విజయభాస్కర రెడ్డి గతినెల 31 వ ప్రారంభం చేశారు. శ్రీ రాజగోపాలరావు అధ్యక్షతన వహించారు. శ్రీ విరూపాక్షరెడ్డి స్వాగతమిచ్చారు. ప్రభుత్వ సహాయాన్ని సక్రమంగా వినియోగించుకోవలసిందిగా అధ్యక్షులు సూచించారు. శ్రీ హరిహరరావు శ్రీ సోమిరెడ్డి, శ్రీ కృష్ణమూర్తి ఉపన్యసించారు.

### బండిపాలెం

పంచాయతీబోర్డు అధ్యక్ష ఎన్నిక గతినెల 29 తేదీన, సందిగాము డిప్యూటీ పంచాయతీ ఉద్యోగి శ్రీ కె. రామారావు అధ్యక్షతన జరిగినది. పంచాయతీ బోర్డు అధ్యక్షులుగా శ్రీ రేపాల బుచ్చిరాము శేషయ్య శ్రేష్ఠిని ఏకగ్రీవముగా యెన్నుకున్నారు. సందిగాము పంచాయతీ ఉద్యోగి రామారావు, రేపాల శేషయ్య, బ్లాకు ఉద్యోగి శ్రీ మధుసూదనరావుగారు పంచాయతీ విధులు, బాకు వుపయోగములనుగూర్చి, వుపన్యసించారు.

## రామచంద్రపురం తాలూకా నాయీ బ్రాహ్మణసంఘం

కాకినాడ, ఆగస్టు 25: తూర్పు గోదావరిజిల్లా నాయీ బ్రాహ్మణ సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల రామచంద్రపురంలో జరిగినది. శ్రీ గిడుతూరి అప్పారావు అధ్యక్షత వహించారు.

చింతపల్లి అప్పారావు, లలిత వెంకటరావు, ఆలపాటి వెంకటరత్నం భాగవతారీ, గూనపల్లి సూర్యనారాయణ భాగవతార్ గార్లు, వెనుకబడిన జాతులకు ప్రభుత్వ సహాయం గూర్చి ఉపన్యసించారు. సాయంకాలం పురవీధులల్లో నినాదాలతో ఊరేగింపు జరిపారు. ఈ క్రిందివారిని కార్యవర్గం ప్రకటించారు. తాలూకా సంఘానికి ఎన్నికయినారు. అధ్యక్షులు: శ్రీ కోలాపూడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు: శ్రీ వంకదారి మూర్తి బ్రాహ్మణుడు, కార్యదర్శి: శ్రీ దల్లపిల్లి జగన్నాథం, సహాయ కార్యదర్శి: శ్రీ చెల్లాపు దుర్గారావు, కోశాధికారి: శ్రీ కొక్కిపూడి రాములు, కార్యవర్గ సభ్యులు: గుబపల్లి నాగభూషణం, వెమలూరి అచ్యుతరామయ్య, పల్లిపల్లి పద్మనాభరావు సుందరపల్లి పకీరుగారు పాల్గొన్నారు.

## బహుళార్థ సాధక కార్యక్రమం

### 3 నెలల్లో 3 వేల యకరాలు సాగుకు లాయకీ

హైదరాబాదు, ఆగస్టు 31: రాష్ట్రంలో బహుళార్థ సాధక కార్యక్రమం అనులు జరుగుతున్న శాఖలకు ప్రాంతాలలో జూన్‌తో అంతమైన యేడు నెలలో 8,284 యకరాలను సాగుకు లాయకీగా మార్చటమేగాక 91 యకరాలను సాగుచేశారు.

ఇంతేగాక 6051 మణుగుల మేలు రకం విత్తనాలను, 868 మణుగుల రకాయువిక ఎరువులను పంచిపెట్టి 2320 వ్యవసాయ ప్రదర్శనాలను జరిపారు.

113 యకరాల్లో హరలను, పళ్ళను పెంచారు. 28 యకరాలను జపాన్ పద్ధతికి మార్చారు. 1891 ఎకరాల గోతులను 1602 పెంట గోతులను త్రవ్వారు. 141 వ పథకాలకు పరీక్షలను పంచి 2024 కూరగాయల్ని పేశారు. మంచి జాతి పశువులు 5 పక్షులను 15 పరిశుభ్రపరిచి 892 పశువులకు బుడ్డగొట్టారు. కొత్తగా 17 బావులను నిర్మించి 31 పాత బావులను మరమ్మతు చేశారు. 351 పాడరాని పాయిలు, 135 పాయిఖానాలు 2501 గజాల ముళుకు కాలువలను ఏర్పాటు చేశారు."

సాంఘిక విద్యారంగంలో 58 ప్రజా సంస్థలను అభివృద్ధిచేసి 6 సమావేశ కేంద్రాలను, 8 వయోజనవిద్యా కేంద్రములను ఏర్పాటు చేశారు. 235 మంది వయోజనులకు శిక్షణ ఇచ్చారు. మూడు కొత్త పాఠశాలలను ఏర్పాటు చేశారు.

నిజామాబాదులో ఇంకనూ కొత్తగా 10 మైళ్ళ 8 ఫర్లాంగులరోడ్డును నిర్మించి 28 మైళ్ళ 6ఫ. కచ్చారోడ్డును మరమ్మతు చేశారు. 20 సహకార సంఘాలను ఏర్పాటుచేసి పాత, కొత్త సంఘాలలో 792 మందిని సభ్యులుగా చేర్చారు. చిన్న మొత్తాల పొదుపు క్రింద 265 హుండీల ద్వారా రు 846 లు వసూలు అయింది.

మొత్తం ప్రాజెక్టుల మీద ప్రభుత్వం ఖర్చు రు 1,56,429 మిండాలుగల ప్రజల నుండి రు 8,668 లు వసూలు అయింది.

## శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు సన్మానం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 31: అఖిల భారత కాంగ్రెసు కార్యకర్త అల్లూరి సత్యనారాయణరాజు దంపతులను ఇటీవల [illegible] "[illegible] రాజు దంపతులను [illegible] ప్రశంసించారు.

[illegible] సత్యనారాయణరాజు [illegible] ట్రాక్టరు అధ్యక్షులు [illegible] శ్రీ రామభద్రరాజు సన్మానపత్రం అర్పించారు. కాసనసభ్యుడు శ్రీ పాటి పర్వత పాదమూర్తిరాజు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శ్రీ వెంకట్రాజు, శ్రీ సత్యనారాయణరాజు గుణగణాలను ప్రశంసిస్తూ, రాష్ట్ర పురోభివృద్ధికి ఆయన కారకుడనీ, కాంగ్రెసు అధికారమార్గం ఆదర అభిమానాలను సంపాదించిన వ్యక్తిఅనీ, ఆయనలో పట్టుదల, నిగ్రహం, ధైర్య సాహసాలు మూర్తీభవించి ఉన్నాయనీ అన్నారు. ఎనుబదళ్ళ సభ్యుడు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు మాట్లాడుతూ, శ్రీ అల్లూరి గ్రామ కాంగ్రెసు సంఘాలలో మొదలు రాష్ట్ర సంఘం వరకు పనిచేసి మంచి అనుభవం గడించారనీ, అందువల్లనే అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శిగా నియుక్తులయ్యారనీ, శ్లాఘించారు. కాసనసభ్యులు శ్రీయుతులు గాదిరాజు జగన్నాథరాజు సంబూరి శ్రీనివాసరావు, ఎనుబదళ్ళ సభ్యుడు రుద్రరాజు రామలింగరాజు, సభ్యులుకూడా శ్రీ అల్లూరి ప్రజా సేవను ప్రశంసించారు.

శ్రీ సత్యనారాయణరాజు తమ సమాధానంలో ప్రతి కాంగ్రెసు కార్యకర్త స్వార్థం విడనాడి కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయడానికి పూనుకోవాలనీ కాంగ్రెసు అధికారులలోనికి వచ్చిన తర్వాత అనేక అభ్యుదయ కార్యక్రమాలు జరిపిందనీ విజ్ఞప్తిచేశారు. శ్రీ పాగిరాజు రామభద్రరాజు శ్రీ సత్యనారాయణరాజు దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ అల్లూరి కీర్తిక్రమపై చెక్కిన పెన్ బహూకరించారు. శ్రీ రామభద్రరాజు బహూకరించారు. ఈ చిత్రాన్ని తయారుచేసిన శ్రీ కె. గంగరాజుకు ఆయన అభినందనపత్రాలు ఇచ్చారు. (స్వ. వి.)

## ముదునూరు కేంద్రంగా కొత్త తాలూకా

హైదరాబాదు, ఆగస్టు 30: నిజామాబాద్ జిల్లా బన్సావాడా తాలూకాలోని బిజ్‌కొండ, జుక్కల్ పీర్కాల గ్రామాలు ఆ తాలూకానుండి మినహాయించి, మదునూరు తాలూకా ఆక్రమించి కొత్త తాలూకాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. కొత్త తాలూకా ముఖ్యపట్టణం అవబోయేది మదునూరు. మదునూరు తాలూకా తిరిగి పరిపాలనా సౌకర్యాలకు ఒక యూనిట్ తాసిల్దార్ నిర్వహిస్తాడు. ఆయనకు 1317ఫసలీ హైదరాబాద్ భూసంస్కరణల చట్టం క్రింద తాసీల్దారుకుగల అధికారాలన్నీ ఉంటాయి. ఈ మార్పు త్వరలో అమలులోకి వస్తుంది.

## ఆకాశవాణి

### గురువారం, సెప్టెంబరు 4

హైదరాబాద్ (ఎ)
(405.4, మీటర్లు)

ఉ॥ 6.50 సుప్రభాత్ 7 తెలుగు వా 7-15 'బి' వలె 7-45 హిందీ ప్రసంగము 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8.30 హిం. సం. పాఠం. 8-45 ప్రాంతీయ సుగమసంగీత్.

సు॥ 12.30 రాగధార 1 మహిళా సుందరి 1-30 లయవిన్యాసం 1 50 తెలుగు వా 2 'బి' వలె 2-10 ఉర్దూ. 2 20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 3 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3.45 పాఠశాలలకు (ఉర్దూ)

సా॥ 6 ప్రకటనలు 6-15 గ్రామీణ 7 తెలుగు వా 7-15 నాట్యోత్సవ: ప్రసంగం 7-30 తెలుగు కవుల కావ్య మార్గాలు: ప్రసంగం 7-45 'ఎ' వలె 8-30 వార్తాసమీక్ష 8-40 ఢిల్లీ వలె 9 ఆంగ్ల వా 9-15 ఉర్దూ వా 9-30 పర్వతనేని వీరయ్య చౌదరి 10 హిందీ వాద్య సంగీతం 10-30 సమాప్తి.

హైదరాబాద్ (బి)
(42 02 మీటర్లు)

ఉ॥ 6-30 'ఎ' వలె 7-15 పర్వతనేని వీరయ్య చౌదరి 8 'ఎ' వలె 8-15 ఫీజేలు 8-30 'ఎ' వలె.

సు॥ 12-30 'ఎ' వలె 2 వేణువు సితార్ 2.20 'ఎ' వలె 3-45 ప్రాచీన్ సంగీత్.

సా॥ 6 'ఎ' వలె 9-15 వీణ 9-30 'ఎ' వలె 10-30 సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభోదయం 6-40 భక్తి రంజని 7 తె వా. 7-15 హైదరాబాదు వలె 7-45 సంగీతశిక్షణ 8 ఆంగ్ల వా. 8-15 హిందీ వా.

సు॥ 1 మద్రాసు వలె 1-30 శాస్త్రీయసంగీతం 1.40 హిందీ వా. 1-50 తె వా. 2 ఫీజేలు 2-20 హైదరాబాదు వలె 2.50 ఫీజేలు 3 సా. పా. విద్యా.

సా॥ 6 ప్రకటనలు 6-15 గ్రామీణ కార్య. 7 తె వా. 7-15 నాట్యోత్సవ: ప్రసంగం 7-30 హైదరాబాదు వలె 7-45 మద్రాసు వలె 8-30 వార్తాసమీక్ష 8.40 ఢిల్లీ వలె 9 ఆంగ్ల వా 9-15 ఉర్దూ వా 9-30 పర్వతనేని వీరయ్య చౌదరి 10 హిందీ వాద్య సంగీతం 10-30 సమాప్తి.

మద్రాస్ (ఎ)
(819.1 మీటర్లు)

ఉ॥ 7 యుదిప్పాడల్ కళ్ 7-15 తమిళ వా. 7-30 మైథిలీ శ్రీనివాసన్.

సు॥ 12-30 విద్యార్థులకు 1 మహిళా సుందరి 1-30 తిరుమంజరి 1-40 హిందీ వా. 1-50 తిరుమూలర్ 2 తమిళ వా. 2.10 విద్యాలయం.

[illegible]

[illegible] మద్రాస్ (బి)
(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 7 తె. వా. 7-15 వాద్యసంగీతం 7-30 ఏవలె 8 అం. వా.

సు॥ 12 కార్మిక కార్య. 1 కాథ, జయలక్ష్మి 1.30 అం. వా. 1-40 గీతాహారం 1-50 తె. వా. 2 కొడుదులు 2-20 ఉ. పా. విద్యా 2-50 విజయవాడవలె 3 సా. పా. విద్యా.

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 5-50 ప్రకటనలు 6 అం. వా. 6-15 గ్రామీణ కార్య. 7 తె. వా. 7-15 ప్రసంగం 7-30 గాట

## "శాంతి సేనను ఏర్పాటు చెయ్యాలి"

### కేరళ ప్రజాస్వామిక పక్షాల నిర్ణయం

త్రిచూరు, సెప్టెంబరు 1: ప్రజలు ప్రజాస్వామిక హక్కులను పరిరక్షించి, తద్వారా అభ్యున్నతి కార్యక్రమాలను జరిపేందుకు పటిష్టమైన శాంతి సేవను ఏర్పాటు చెయ్యాలని కేరళలోని వివిధ ప్రాంతాలకు చెందిన కమ్యూనిస్టేతర రాజకీయ పక్షాల నాయకుల సేట్ సమావేశంలో నిర్ణయించారు.

కమ్యూనిస్టు వ్యతిరేక సంఘటన నాయకుడు ఫాదర్ వడక్కన్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ పొన్నర శ్రీధరన్ అధ్యక్షత వహించారు.

శాంతిసేనకు బలీయమైన నాయకత్వం సమకూర్చవలసినదిగా ప్రజాస్వామిక పక్షాల నాయకులందరికీ విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు. శాంతిసేన కార్యక్రమాన్ని రూపొందించేందుకు నాయకుల సమావేశాన్ని ఏర్పాటుచేసే అధికారం శ్రీ శ్రీధరన్‌కు ఇచ్చారు.

ఈ కృషి జయప్రదం కావాలని ఆశిస్తూ శ్రీయుతులు పనంపల్లి గోవింద మీనన్, కె. బి. మీనన్, ప్రభృతులు సందేశాలను పంపించారు.

ఆ తరువాత జరిగిన బహిరంగసభలో శాంతిసేన కాథలిక్ మత ప్రచారకుల ప్రాబల్యంలో పనిచేస్తుందని కమ్యూనిస్టులు చెప్తున్న ప్రచారాల్లో నిజం లేదని ఫాదర్ వడక్కన్ వివరించారు: ప్రజల ప్రజాస్వామిక హక్కులను పరిరక్షించి, శాంతికర సేవచేసే ఉద్దేశంతో అన్ని పక్షాల ప్రతినిధులతో శాంతిసేన ఏర్పాటవుతుందన్నారు.

### శ్రీ దేబర్‌ను కలుసుకోవాలని కోరిక

తిరువనంతపురం, సెప్టెంబరు 1: ఈ వారంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ కేరళకు వచ్చినప్పుడు ఆయనను కలుసుకొని మాట్లాడాలని అభిలషిస్తున్నానని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ కాంగ్రెసు అధ్యక్షునికి ఒకజాబును వ్రాశారు.

ఈ నెల 7న శ్రీ ఢేబర్ ఇక్కడికి విచ్చేస్తారట. బహుశా ఈ సమావేశం తిరువనంతపురంలో జరుగుతుంది. కేరళలో కాంగ్రెసు అధ్యక్షుని పర్యటన ఈ నెల 8 నుంచి ప్రారంభ మవుతుంది.

రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ ఇప్పుడు కేరళలో పర్యటిస్తున్నారు. వారాంతంలో ఎర్నాకులంలో ఆయనను కేరళ ముఖ్యమంత్రి కలుసుకొని మాట్లాడారు.

కేరళ విద్యుచ్ఛక్తి ఉద్యోగులు

ఎర్నాకులం, సెప్టెంబరు 1: కరంటులోగా తమ కోరికలను పరిష్కరించకపోతే సమ్మెచేయ్యాలని కేరళ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి కార్యనిర్వాహక ఉద్యోగుల సంఘం నిర్ణయించింది. ఉద్యోగుల సంఘం కోరికలను విద్యుచ్ఛక్తి మండలికి అందజేశారు.

వేతనాలను సవరించే వ్యవహారం పరిశీలనకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సంఘం నిపుణులను సమీక్షించి పైచెప్పిన నిర్ణయాన్ని ఉద్యోగులసంఘం తాలూకు కేంద్ర కార్యాచరణ సంఘం చేసింది.

### మాధ్యమిక పాఠశాలకు ప్రారంభోత్సవం

ఆకిడిదు, ఆగస్టు 29: ఐ భీమవరంలో మొన్న శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు దంపతులకు సన్మానం జరిగింది. సి. బి. మిషన్ మాధ్యమిక పాఠశాలకు శ్రీ అల్లూరి మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేశారు. శ్రీ డి. శేషజమిన్, శ్రీ జి. వెంకటరత్నం, శ్రీ కె. కనకరత్నం, స్వాగతమిచ్చారు. శ్రీ రుద్రరాజు లింగమూర్తి పతాకావిష్కరణ జరిపారు. శ్రీ గాదిరాజు జగన్నాథరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ సత్యనారాయణరాజు మాట్లాడుతూ పాఠశాల చరిత్ర వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పార్టీ రాజకీయాలలో దిగరాదని హెచ్చరించారు. త్వరలో ఇది ఉన్నత పాఠశాలగా, తరువాతి కళాశాలగా, మారగలదని ఆశించారు. శ్రీ యస్. జక్కరయ్య, శ్రీ కె. సింహాచలం ఉపన్యసించారు. శ్రీ కె. కనకరత్నం వందన మర్పించారు.

### కృష్ణాజిల్లా నిర్మాణ కార్యకర్తల సంఘం

విజయవాడ, ఆగస్టు 20: ఆంధ్ర రత్నభవనంలో కృష్ణాజిల్లా నిర్మాణ కార్యకర్తల సమావేశం ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల సంఘాధ్యక్షులు శ్రీ ప్రభాకర్ జీ అధ్యక్షతన జరిగింది. శ్రీ ప్రభాకర్, పాధు సుబ్రహ్మణ్యం ముప్పీ లక్ష్మీనారాయణ, గోపరాజు రామచంద్రరావు, గుళ్ళపల్లి రామబ్రహ్మంగారలు భవిష్యత్కార్యక్రమం గురించి ప్రసంగించారు. కృష్ణాజిల్లా నిర్మాణ కార్యకర్తల సంఘానికి శ్రీ ముప్పీ లక్ష్మీనారాయణ అధ్యక్షులుగను, శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగను, శ్రీ మల్లి పాధున సహాయ కార్యదర్శిగను, శ్రీ పాధు సుబ్రహ్మణ్యం, రాయి రాములు, ఉంటికూరి నరసింహారావు, యెర్నేని దేవయ్యతీదేవి, యేర్నేని సూర్యనారాయణ, శ్రీమతి కనూరి దేవి గారలు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికైనారు. సంఘ కార్యాలయం విజయవాడలో ఉంచేందుకు తీర్మానించారు.

## ఆంధ్ర బియ్యం కొనుగోలు వ్యవహారం

### కేరళలో విచారణ

ఎర్నాకులం, సెప్టెంబరు 1: ఆంధ్ర నుంచి కేరళ ప్రభుత్వం క్రిందటి ఆగస్టు సెప్టెంబరులలో రెండు వేల టన్నుల బియ్యం కొన్న వ్యవహారాన్ని విచారిస్తున్న ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ టి. రామన్ నాయర్ ఎదుట కేరళ ప్రభుత్వోద్యోగి శ్రీ భాస్కరన్ నాయర్ ఇవాళ్టి సాక్ష్యం ఇచ్చారు. ఆయన ఇట్లా చెప్పారు: "ఆంధ్రలో ఉప్పుడుబియ్యం ఏమాత్రం దొరుకుతేనో కనుక్కురావడానికి కిందటి జూన్‌లో నన్ను ఆంధ్రకు పంపించారు. అంతకుముందు మే 31న తిరువనంతపురంలో ఆహారశాఖ మంత్రిని నేను కలుసుకొని మాట్లాడాను. అఖిలభారత కిసాన్‌సభ కార్యదర్శి శ్రీ ప్రసాదరావుతో (ఆంధ్ర), ఉత్కళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గురుచరణ్ పట్నాయక్‌తో నన్ను పరిచయంచేస్తూ రెండు జాబులను ఆహారశాఖమంత్రి నాకు ఇచ్చారు. అవసరమైన భోగట్టాను సేకరించడంలో ఆ రెండు రాష్ట్రాలలోనూ వారిద్దరూ నాకు సహాయపడ్డారని ఆహారశాఖ మంత్రి నాకు చెప్పారు. అంతకు తప్పితే ఆ ఇద్దరినీ గురించి మంత్రితో నేనేమీ మాట్లాడలేదు. ఆ జాబులలోని వివరాలు నాకు తెలియవు."

"జాబులపై చిరునామాలను చూచిన తరువాతనే వారిద్దరూ కమ్యూనిస్టుపార్టీ సభ్యులని నాకు తెలిసింది."

శ్రీ బావాతిరపు న్యాయవాది అడిగిన ప్రశ్నలకు శ్రీ భాస్కరన్ నాయర్ ఇట్లా సమాధానం చెప్పారు: "ఆంధ్రలో ఉండగా ఆ రాష్ట్ర ప్రభుత్వ బియ్యం సరఫరా అధికారులనుగానీ, కేంద్ర ప్రభుత్వ అధికారులనుగానీ నేను కలుసుకోలేదు. శ్రీ ప్రసాదరావును మాత్రమే కలుసుకున్నాను. ఆంధ్రలో బియ్యం కేంద్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులూ అక్కడ ఉన్నారని నాకు తెలుసు. బియ్యంధరలను తెలుసుకొంటూండడం నాకు చేసినపని. వారినైనా నేను సంప్రదించలేదు. విచారించి నాకంతటనేనే బోగట్టా సేకరించాలని నిర్ణయించుకున్నాను."

"విజయవాడలో 1957 జూన్ 9న శ్రీ ప్రసాదరావును కలుసుకుని జాబును ఇచ్చాను. అయితే నేను సేకరించిన వివరాలకంటే ఎక్కువ వివరాలేమీ శ్రీ ప్రసాదరావు నాకు చెప్పలేకపోయినారు. బియ్యం ఏవిధంగా కొనవలసినది శ్రీ ప్రసాదరావు నాకు సూచించలేదు."

"నుండలపద్ధతి అనులులోకి వస్తుందికనుక ఒరిస్సా సరఫరాల శాఖనుంచి కేరళకు బియ్యం తెప్పించడం సాధ్యంకాదని కిందటేడు జూన్ 9న విజయవాడ నుంచి ఓరిస్సాకు బయలుదేరి వెళ్ళేప్పుడే నాకు తెలుసు. అయినా ఉప్పుడు బియ్యం అక్కడ ఏమాత్రం కొనవలసినవో, కేంద్రద్వారా కేరళప్రభుత్వం తెప్పించ దలుచుకుంటే ధరలు ఎటా ఉన్నయ్యో తెలుసుకుందామని నేను అక్కడికి వెళ్ళాను. శ్రీ పట్నాయక్‌ను కూడా కలుసుకుని నేనే ఆజాబు ఇచ్చాను."

ఈ బియ్యం కొనుగోలు వ్యవహారంలో ఆంధ్రకు కేరళప్రభుత్వం పంపిన ఇంకా ఇద్దరు ప్రత్యేకాధికారులు శ్రీయుతులు వి. మాధవమీనన్, టి. కె. రామన్‌లను కూడా ఇవాళ్ళ విచారించారు.

### 1941 ఇరాక్ విప్లవ నాయకుని ప్రవాసం అఖరు

కెయిరో, సెప్టెంబరు 1: బ్రిటన్‌కు విరుద్ధంగా 1941 లో ఇరాక్‌లో తిరుగుబాటు లేవదీసి విఫలుడు అయిన నాయకుడు శ్రీ రషీద్ అలీ ఎల్ గైలానీ ప్రవాసం, అంతమైనది. ఆయన 17 సంవత్సరాలు ప్రవాసంలో గడిపి నేడు ఇక్కడినుండి బాగ్దాద్‌కు బయలుదేరి వెళ్ళారు.

శ్రీ రషీద్ అలీ ఈ 17 ఏళ్ళలో అధికభాగం అలెగ్జాండ్రియా (ఈజిప్టు)లో గడిపారు. ఇటీవల అరబ్ పత్రికలు చాలాతీరచుగా ఆయనపేరు తలెత్తుతున్నవి. ఇరాక్ సూచిత రిపబ్లిక్ అధ్యక్షుడవనని శ్రీ రషీద్ అలీ అలంకరించ వచ్చునని పత్రికలు ఊహిస్తున్నవి.

## వ్యాపారంలో ఉత్తమ ఆదర్శాలు అవసరం

విజయనగరం, ఆగస్టు 29: శ్రీ వాపవాంబికా ధర్మసంస్థ చతుర్థ వార్షికోత్సవం శ్రీ కె. యస్. దత్ అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ చిన్నపరిశ్రమల స్థాపనకు విశాఖజిల్లా నుంచి దరఖాస్తులు విరివిగా రావాలని సూచించారు. ఆంధ్రలో వాణిజ్యం ఇతర ప్రాంతీయుల చేతుల్లోకి పోకుండా కాపాడాలని, ఉత్తేజపు ఆదర్శాలు అవలంబించాలని కోరారు.

శ్రీ నారాయణం విశ్వనాథం సన్మానపత్రం సమర్పించారు. శ్రీ పెంటపాటి హనుమంతరావు పద్యరత్నాలు చదివారు. శ్రీ పెంటపాటి వరసింగరావు నివేదిక చదివారు. శ్రీ పెంటపాటి చినవెంకన్న ప్రసంగిస్తూ దరఖాస్తులు పరిష్కరించడంలో అధికారుల అవసరం జాప్యాన్ని విమర్శించారు. వర్తకులు తమ ఇబ్బందులను వాణిజ్యమండలి దృష్టికి తేవాలని శ్రీ విశ్వనాథం సూచించారు.

భారతి శిక్షణవైద్యుల (అస్థిచికిత్స) మహాసభ ఆహ్వానసంఘానికి ముద్రాసు మేయరు శ్రీమతి తారాచెరియన్ ఇటీవల సత్కారం చేసినప్పుడు.

## 'మజీద్ అభియోగం' ముద్దాయిలు నిర్దోషులని తీర్పు

కొట్టాయమ్, సెప్టెంబరు 1: నేరారోపణల తిరుపు పాత్రులు నమ్మతగినవిగా లేవంటూ "మజీద్ అభియోగం లో" 25 మంది ముద్దాయిలూ నిర్దోషులని అదనపు జిల్లా సెషన్సు జడ్జీ శ్రీ నారాయణ మీనన్ యివాళ తీర్పు చెప్పారు.

శాస్త్రిమంత్రి శ్రీ టి. ఎ. మజీద్, పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. టి. పున్నూస్, ఇంకా కొంతమంది ప్రయాణం చేస్తున్న మోటారుకారును కంజిరపల్లి వద్ద 1957 సెప్టెంబరు 26న ముద్దాయిలు కర్రలతో, ఆయుధాలతో పడి, శ్రీయుతులు మజీద్, పున్నూస్‌లను హత్య చెయ్యాలని ప్రయత్నించారని నేరారోపణ వాదన. శిక్షాస్మృతి 307, 427, 149 నిబంధనల ప్రకారం, ముద్దాయిలు నేరం చేసినటు నేరారోపకులు హాజరుపెట్టిన సాక్ష్యాలల్ల యిజుపు కాలేదని అదనపు సెషన్సు జడ్జి అన్నారు. ముద్దాయి లందరూ నిర్దోషులని నిర్ణయించారు.

## జోర్డాన్‌రాజు తల్లి స్విట్జర్లాండ్ ప్రయాణం

రోమ్, సెప్టెంబరు 1: జోర్డాన్ రాజు హుస్సేన్ తల్లి జైన్‌రాణి వైద్యులు సలహాపై స్విట్జర్లాండులో చికిత్సపొందడానికి బయ్యుతూ అమ్మాన్‌నుంచి నేడు ఇక్కడికి వచ్చారు.

ఆమెవెంట హుస్సేన్ రాజు పసూరైరాకుమారి అలియా (రెండేళ్ళు), హుస్సేన్‌రాజు సోదర రాకుమారి బస్మన్ కూడా వచ్చారు.

## జినీవాలో అణు శాస్త్రజ్ఞుల సభ

(1వ పేజీ తరువాయి)

విజ్ఞానశాస్త్రం మనకు తెలుపగలదని నా దృఢవిశ్వాసం."

### బ్రిటిష్ ప్రధాని అశాభావం

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ తనసందేశంలో "1955 లో జరిగిన అంతరాతీయ శాస్త్రిజ్ఞుల మహాసభ మహత్తర సంఘటనగా ప్రసిద్ధికెక్కింది. ఆ మహాసభవలె ఇదికూడా జయప్రదం కావలదని ఆశిస్తున్నాను" అన్నారు.

"అణుశక్తివల్ల మానవజాతికి అనేక ఉపయోగాలున్నాయి. ఇంత ముఖ్యమైన ఈ రంగంలో వివిధ రాజ్యాలు సహకరించడానికి ఇచ్చపడుతున్నాయనడానికి ఈ మహాసభయే నిదర్శనం. ఇందుకు మా ప్రభుత్వం సంతోషిస్తోంది" అని బ్రిటిషు ప్రధాని అన్నారు.

### డిగాలీ శుభాకాంక్షలు

"శాస్త్రిజ్ఞుల కృషి ఫలప్రదం కావాలని మనసారా కోరుతున్నాను" అంటూ ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగాలీ సందేశం పంపారు.

విజ్ఞానతృష్ణే ప్రధానంగా ఉండే, మా చర్చలను, ఆశాభావంతో ఖాన్స్ గమనిస్తూ ఉంటుందనికూడ ఆయన అన్నారు.

### సుస్థిరమైన శాంతికి పునాది: నెహ్రూ ఆకాంక్ష

సుస్థిరమై చిరకాలం నిలవగల శాంతికి, వివిధరాజ్యాల మధ్యసద్భావం ఏర్పడటానికి పునాదులు వేయడంలో ఈ మహాసభ తోడ్పడగలదని ఆశిస్తున్నాను" అని భారతి ప్రధాని శ్రీ నెహ్రూ తమ సందేశంలో తెలిపారు.

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం విషయమై క్రిందటిపారి మహాసభ జరగడం గొప్ప సంఘటన అని శ్రీ నెహ్రూ వర్ణించారు. ఈలోగ అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు ఉపయోగించడంలో సాధించిన సుమహత్తర అభివృద్ధికి ఆ మహాసభయే కారణమని ప్రధానమంత్రి అన్నారు.

"ఈ ద్వితీయ మహాసభ అన్ని రాజ్యాల ప్రజల క్షేమాభివృద్ధి కోసం అణుశక్తి వినియోగరంగంలో ఏర్పడిన అంతర్జాతీయ సహకారాన్ని ఇతోధికంగా పెంపొందింపగలదని, సుస్థిరమైన చిరకాలం నిలవగల శాంతికి, సద్భావానికి పునాదులు వేయడంలో తోడ్పడగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ నెహ్రూ అన్నారు.

## బ్రిటిష్ ఖజానా శాఖతో మొరార్జీ మంతనాలు

### శుక్రవారం న్యూయార్కు ప్రయాణం

లండన్, సెప్టెంబరు 1: భారతదేశం ఆర్థిక, రాజనీతిక, వాణిజ్య సమస్యలను గూర్చి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, బ్రిటిష్ ఖజానాశాఖ ఉద్యోగులతో మంతనాలు ప్రారంభించారు.

బ్రిటిష్ ఖజానాశాఖ భవనాలలోనే ఈ మంతనాలు సాగుతున్నాయి.

బ్రిటిష్ ఖజానామంత్రి శ్రీ డెరిక్ హెచ్ కోట్ అమోరీ, కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి ఎరల్ హోం, ఇంకా ఇతర పెద్ద ఉద్యోగులు ఈ సమావేశాలలో పాల్గొన్నారు.

ఈ సమావేశాలకు పోయేముందు, శ్రీ మొరార్జీ, బ్రిటిష్ బోర్డు ఆఫ్ ట్రేడ్ అధ్యక్షుడు సర్ జేమిడ్ ఎక్లెస్టన్‌తో ఒక గంటసేపు మాట్లాడారు.

ఢిల్లీనుంచి ఇక్కడికు వచ్చిన అనంతరం శ్రీ దేశాయ్, బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్, ఆర్థికమంత్రి శ్రీ అమోరీ, బోర్డ్ ఆఫ్ ట్రేడ్ అధ్యక్షుడు సర్ ఎక్లెస్టన్‌తో మూడు పాయింట్లు ఇతఃపూర్వమే ఒకసారి మాట్లాడివున్నారు.

భారతదేశానికి బ్రిటన్ ఎంత అప్పు కలుగుతుంది? ఈ విషయమే ఈ చర్చలలో ముఖ్యమైనదిగా కనుపడుతున్నది. చర్చలలోను ప్రధానమైన విషయం అదేనట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం భారతదేశంలో అనులు జరుగుతున్న రెండో పంచవర్ష ప్రణాళిక అనులు జరిగేలాగా ఇంకో 560 కోట్ల రూపాయల (అంటే 42 కోట్ల పౌనులు) విదేశీ ద్రవ్యం అవసరమౌతుంది గనుక, ఈ అప్పులకోసం ఇప్పుడు ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

వాషింగ్టన్‌లో భారతదేశం ఋణ ప్రదాతలు సమావేశమై, ఈ మధ్యనే ఈ అప్పులు ఇవ్వడం విషయమై కొన్ని నిర్ణయాలకు వచ్చివున్నారు. ఆ నిర్ణయాల దృష్ట్యానే, ఇప్పుడు లండన్‌లో మంతనాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

వాషింగ్టన్ సభలో జరిగిన నిర్ణయాల ప్రకారం భారతదేశానికి బ్రిటన్ 850 లక్షల పౌనులు అప్పుగా ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు కొన్ని వార్తలు ప్రచురితం అవుతున్నాయి. కాని బ్రిటిష్ అధికారులు ఇంతవరకు, ఈ వార్తను నిజమని, అబద్ధమని అనడంలేదు.

ఇప్పుడు శ్రీ దేశాయ్, ఈ అధికారులతో ఏమి మాట్లాడుతున్నదీ గూడా తెలియడంలేదు. ఇటు భారతీయోద్యోగులు, అటు బ్రిటిష్ ఉద్యోగులు, ఏమి చెప్పడానికీ నిరాకరిస్తున్నారు.

నేడు జరిగిన సమావేశాలలో భారత ఆర్థిక వ్యవహారాల కమిషనర్ జనరల్ శ్రీ బి. కె. నెహ్రూ గూడా పాల్గొన్నారు. మొన్న శనివారంనాడు ఈయన, వాషింగ్టన్‌నుంచి, ఇక్కడికి వచ్చారు.

శ్రీ బి. కె. నెహ్రూ, శ్రీ మొరార్జీతో, అమెరికాకు, అక్కడి నుంచి కెనడాకు గూడా పోతారు.

లండన్‌లో సమావేశాలు, గురువారంనాడు గూడా జరుగుతాయి.

శుక్రవారంనాడు శ్రీ దేశాయ్, న్యూయార్కుకు బయలుదేరి పోతారు.

బ్రిటిష్ ప్రభుత్వం శ్రీ దేశాయ్‌కి నేడు విందుచేసింది. ఈ విందుకు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, శ్రీ బి. కె. నెహ్రూ, శ్రీ ఝా, శ్రీ అంజారియా, శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యంలు గూడా హాజరైనారు. బ్రిటిష్‌మంత్రులు లార్డ్ హోం, సర్ ఎక్లెస్టన్, సర్ ఫ్రాంక్ లీ, ఇంకా కొందరు మంత్రులు ఉద్యోగులు హాజరైనారు. బ్రిటిషు ప్రతిపక్షనాయకుడు శ్రీ గెయిట్‌స్కిల్ బ్రిటిషు బ్యాంకర్లు, వ్యాపారులు గూడా వచ్చారు.

శ్రీమతి విజయలక్ష్మీపండిట్ గూడా శ్రీ దేశాయ్‌కి విందుచేశారు. ఈవిందుకు సర్ ఎక్లెస్టన్, శ్రీ అమోరీ ప్రభృతులు హాజరైనారు.

## నార్వేనౌకలో అగ్నిప్రమాదం

### హైడ్రోసల్ఫైడ్ నష్టం

బొంబాయి, సెప్టెంబరు 1: బొంబాయి విక్టోరియాతేవులో జార్వేవారి కిరాయినౌకలో అగ్నిప్రమాదం జరిగి, 105 డ్రమ్ములు హైడ్రోసల్ఫైడ్ తగులబడిపోయింది.

ఈ నౌకలోనిప్పు గత వారంలోనే అంటుకుంది. అప్పటినుంచి అగ్నిమాపక దళాలు దాన్ని ఆర్పుదామని ప్రయత్నాలు చేస్తూనేవున్నాయి. ఆ ప్రయత్నాలు సఫలం అయ్యేలోగా ఈ 105 డ్రమ్ములు తగులబడి పోయినాయి.

ఈ నౌక సరుకు కోట్లాల్లో ఇప్పుడు రెండుఅడుగులలోతున నీరు నిల్చివుంది.

భారతదేశంలో ఒక వ్యాపారసంస్థ ఈ సరుకును పశ్చిమ జర్మనీ నుంచి తెప్పించుకుంటోంది.

తేవుఅధికారులు ఈ అగ్ని ప్రమాద కారణాలనుగూర్చి పరిశోధన జరిపిస్తున్నారు.

## ఆయుర్వేద చికిత్సా పరిశోధన

విజయవాడ, ఆగస్టు [illegible] రాష్ట్ర ఆయుర్వేద చికిత్సా పరిశోధనా సంఘ ద్వితీయ వార్షికసభ జిల్లా ఆయుర్వేదమండలి అధ్యక్షుడు శ్రీ కె. జాగర్లమూడి అధ్యక్షతన ఈ నెల ఇక్కడ జరిగింది.

సభను శ్రీ మల్లెల శోభనాద్రి ప్రసంగం ప్రారంభించారు. శ్రీ రేగులపల్లి మన్మథసూదనరావు ప్రార్థనగీతం గానం చేశారు. సంఘ నివేదిక శ్రీ కవిరాజ్ మోహన్ సమర్పించారు. ఆయుర్వేదాభివృద్ధికి అవసరమైన చికిత్సా పద్ధతులను క్రమపరచుటకు తగినంత ప్రచారము కావలెననీ, దీర్ఘవ్యాధుల నివారణకు ఇప్పుడిస్తున్న మందులకంటే అనుభవయోగములనే ప్రయోజనము కన్పించినదనీ ఆయన చెప్పారు.

శ్రీ చక్రవర్తి పరిశోధనావసరములు గురించి మాట్లాడారు. రసవైద్యం గురించి శ్రీ బాయనపల్లి నరసింహంపాత్రుడు బాలరోగాలను గురించి శ్రీ పిళ్ళా అప్పల నర్సయ్యపాత్రుడు, ఔషధాల తయారీని గురించి శ్రీ కొలిమి చిరాంజు, మంత్రవైద్యం గురించి శ్రీ యిలిపిల్ల అప్పారావు పాత్రుడు, ప్రసూతి వైద్యములో అవసరమైన ఔషధములు గురించి శ్రీయుతులు కె. వి. భద్రరావు, వి. రాఘవయ్య, రోగనివారణ ప్రచార అవసరాన్ని గురించి శ్రీ అవనిగడ్డ నాగభూషణం ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేద వైద్య ప్రాముఖ్యాన్ని గుర్తించి ఒకసంఘాన్ని నియమించిందనీ, ఈ సంఘం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినప్పుడు రాష్ట్ర ఆయుర్వేద మహామండలి అభిప్రాయాలను సేకరిస్తుందనీ, ఆయుర్వేద వైద్యులు ఆయుర్వేద పరిశోధనావసరములను ఈ సంఘానికి వివరంగా తెలియజేయటం అవసరమనీ శ్రీ కవిరాజ మోహన్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద చికిత్సా సహకార పరిశోధనా సంఘాన్ని రాష్ట్ర ఆయుర్వేద మండలికి అనుబంధ సంస్థగా ఉంచాలని సమావేశం తీర్మానించింది. దీర్ఘరోగాలను ప్రత్యేకంగా పరిశోధించినవారిని సంఘ నిర్వాహకులుగా ఎన్నుకోవాలని నిర్ణయించడమైనది. తాత్కాలికంగా ప్రావిన్సు ప్రజానానందజీని అధ్యక్షుడుగాను శ్రీ కవిరాజ్ మోహన్‌ను కార్యదర్శిగాను, ఎన్నుకున్నారు.

ఈ వేళ ఉదయం జరిగిన సభలో ఎరువసభ అధ్యక్షుడు శ్రీ మూడపాటి హనుమంతరావుకు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి తరపున సన్మానపత్రము సమర్పించారు.

శ్రీ మజీ అప్పలనరసింహం పాత్రుడు వందన సమర్పణ చేశారు.

## కాశ్మీర్ సమస్యపై పాక్ విధానం

### నిర్ణయించేందుకు అఖిలపక్ష సమావేశం

కరాచీ, సెప్టెంబరు 1: కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ జాతీయ విధానాన్ని రూపొందించేందుకు ఈ నెలాఖరున అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయదలచినట్లు పాకిస్తాన్ జాతీయ కౌన్సిల్ సభలో ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్ ప్రకటించారు.

"కాశ్మీర్‌కు స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు" పాకిస్తాన్ తీసుకోవలసిన చర్యనుగురించి ప్రజాభిప్రాయం ఆలోచించేందుకు పాకిస్తాన్ నాయకులను, పాకిస్తాన్ ఆక్రమణలోని కాశ్మీర్ నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తామనికూడా ఆయన తెలిపారు.

జూన్ 29న యుద్ధవిరమణ పరిహద్దునదాటి భారతి ప్రాంతంలో ప్రవేశించే చొదురిసులాం అబ్బాస్‌ను అరెస్టు చేసినందుకు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఖండిస్తూ ప్రతిపక్ష సభ్యుడు ముంతాజ్ దౌలతానా ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై రెండుగంటలపాటు చర్చ జరిగింది. ఈ చర్చకు సమాధానంఇస్తూ శ్రీ నూన్ పైవిషయం తెలియజేశారు.

మాజీ ప్రధానులు సురావర్దీ, చుంద్రిగర్ కూడా ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీ నూన్ ఇంకా యిలా అన్నారు: "సులాంఅబ్బాస్ లక్ష్యంతో నేనూ ఏకీభవిస్తాను. కాని ఆయన అనుసరించిన విధానంయాత్రం సచ్చలేదు. కొంతవరకూ సహనంతో వ్యవహరించాలి. ఢిల్లీకి సంప్రదింపులకు వెళ్లే దృష్ట్యా, సభ్యులు ఆగ్రహావేశాలతో మాట్లాడరాదు. భారతి, పాకిస్తాన్ సమస్యలను సామరస్యంతో పరిష్కారం చేసికోవాలి. గత పది సంవత్సరాలుగా పాకిస్తాన్ యుద్ధం చెదిరింపులతో ఉంది. ఈ చెదిరింపులవల్ల ఫలితం ఏమీ కలగలేదు. పాకిస్తాన్ మైత్రిగా ఉంటామని భారతదేశం మాట ఇస్తే, ఆ మైత్రీ భావం ఉభయదేశాల సమస్యలను పరిష్కారంచేస్తే, ఇందుకు అవకాశం ఇవ్వాలనే అనుకొంటున్నాను. శాంతియుతమైన, మైత్రి విధానాలు మన సమస్యలను పరిష్కారంచేయలేకపోతే, ఇతర విధానాలను గురించి ఆలోచించవచ్చు.

### యుద్ధ ప్రకటనలవల్ల కలిగేనష్టం

యుద్ధంవల్ల రెండు దేశాలకూ ప్రమాదమే. కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ తీసికోవలసిన తరువాతి చర్యలు గురించి చిత్రిన్న వాతావరణంలో చర్చించాలి. ఖచితంగా యుద్ధ ప్రకటనలు చేయగూడదు. ఆ ప్రకటనలవల్ల ఏదైనా సంధి విస్తే, యుద్ధాన్ని గురించి మాట్లాడాడుమని మనలను నిందిస్తారు: ఏమిత్రకాజ్యమూ మనకు అండగాలేదు."

శ్రీ నూన్‌కు ముందు మహారథి మాట్లాడుతూ "భారతదేశ సంకెళ్లనుండి కాశ్మీర్‌ను విముక్తి" చేసే బాధ్యతి కాశ్మీర్ ప్రజలదికాదనీ, పాకిస్తాన్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఆక్రమిత కాశ్మీర్‌లో ఎన్నికలు జరగాలన్నారు.

కాశ్మీర్ సమస్య, ఆక్రమిత కాశ్మీర్ వ్యవహారాల నిర్వహణలో పాకిస్తాన్ ప్రభుత్వాన్ని చాలామంది సభ్యులు విమర్శించారు. గులాం అబ్బాస్‌ను, వలంటీర్లను చేపరతుగా విడుదలచేయాలనీ, కాశ్మీర్ సమస్యపై జాతీయవిధానాన్ని రూపొందించేందుకు అఖిలపక్ష సమావేశం జరపాలనీ ప్రతిపక్షనాయకులంతా కోరారు.

### పాక్ సేనలు సరిహద్దును దాటేరోజు వస్తోందట

పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి క్విజిల్ బాష్ మాట్లాడుతూ కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దును పాకిస్తాన్ సేనలు అతిక్రమించేరోజు వస్తోందనీ, ఇంతకుమించి ప్రత్యామ్నాయ చర్యకు మారంఉండదనీ అన్నారు. ఈ సరిహద్దును దాటాలని మనం నిర్ణయించిన రోజున చౌదురి గులాం అబ్బాస్ బయటకువచ్చి మన సైన్యాలను నడుపుతారనికూడా ఆయన అన్నారు.

యుద్ధవిరమణ పరిహద్దును దాటేప్రయత్నం చేయకపోతే, అబ్బాస్‌ను ప్రభుత్వం విడుదలచేస్తుందని తాము తెలిపామన్నారు. అబ్బాస్ లక్ష్యానికి పాకిస్తాన్‌లో ఎవ్వరూ వ్యతిరేకం కాదన్నారు. అబ్బాస్‌ను, ఆయన అనుచరులను సరిహద్దును దాటనిస్తే హిందువులు వారిని పట్టుకొనగలరనీ, వారి పరిస్థితి ఎలాఉండేదో పాకిస్తాన్‌కు తెలిసేది కాదనీ అన్నారు. "వారిని కాల్చివేయవచ్చు; పట్టుకొనవచ్చు; లేదా నానాబాధలూ పెటవచ్చు. అప్పుడు మనం చేసేది ఏమిటి?" అని ప్రశ్నించారు.

అనంతరం పాకిస్తాన్ ఆర్థికమంత్రి మాట్లాడుతూ క్విజిల్ బాష్ ప్రకటనను వివరించారు. కాశ్మీర్ వలంటీర్లను కాల్చివేయడంగాని, పట్టుకొనడంగాని బాధపెటడంగాని జరిగితే, పాకిస్తాన్ ఏదో ఒక చర్యను తీసికోవలసి ఉంటుందన్నారు. భారతదేశంలో యుద్

## గంటల పంచాంగం

నిలంబనామ సం॥ నిజశ్రావణ బ॥ పంచమి 1958 సం॥ సెప్టెంబరు 3 బుధవారం బ॥ పంచమి 22-39 అశ్విని 14-22 వర్జ్యం 9-51 ల 11-39 కు వర్జ్యం రా 1-12 ల 8-0 కు.

బ॥ షష్ఠి సెప్టెంబరు 4 గురువారం సు॥ షష్ఠి రా 1-5 భరణి 17-26 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఓరుచేయని యుపకరించిన
పరవర యత్రియము తన మనంబున కగు బా
రొగలను పని సేయుటనిని
కరాయజము పరమదర్మపథములు తెల్లన్
(మహాభారతము)

నిలంబనామ సం॥ నిజశ్రావణ బ॥ పంచమి

బుధవారం

## కడెం ప్రాజెక్టుకు కలిగిన నష్టం

దాదాపు రెండువేల అడుగుల పొడవున, సలభై అడుగుల లోతున కడెం ప్రాజెక్టు ఆనకట్ట కొట్టుకుపోయింది. 179 లక్షల రూపాయిలతో ఈ డాము ను నిర్మించారు. డాముకు జరిగిన నష్టం వివరాలు కాని, కడెంనది వరదవల్ల నదీతీర గ్రామాలకు జరిగిన నష్టం వివరాలు గాని ఇంకా పూర్తిగా తెలియలేదు. ప్రమాదం వార్త తెలియగానే ఆ ప్రాంతానికి వెళ్లిన పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ నష్టం మొదట భయపడినంతగా లేదని తెలియజేశారు. ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు కడెం ప్రాజెక్టు డాముకు గండిపడినట్లు వార్తలు అందిన వెంటనే పరిస్థితిని స్వయంగా తెలుసుకొనవలసి [illegible] డాము ప్రాంతానికి [illegible]రు. ఆంధ్రప్రదేశ్ [illegible] నిర్మాణం పూర్తి [illegible] ప్రాజెక్టులలో ఇది [illegible] సంవత్సరం [illegible] పాట ప్రాంతంలో [illegible] వర్షాలవల్ల ఇదే విధంగా [illegible]గా ఏర్పడిన ప్రాజెక్టు [illegible]గా కొట్టుకుపోయింది. [illegible] భాటిని తట్టుకోగల బలం [illegible] లేకపోవడంవల్ల [illegible] పాట ప్రాంతంలో [illegible]క్క నష్టం సంభవించింది. [illegible]ంగి, మల్లిమడుగు ప్రాజె[illegible] ఎక్కువ నష్టం జరిగింది. [illegible]క్టు నిర్మాణాలు దెబ్బతిని[illegible]నికి గల కారణాలను [illegible] ప్రభుత్వ ప్రధాన ఇంజ[illegible] విచారించారు.

[illegible]న్నిడు కడెం ప్రాజెక్టుకూడా [illegible] కాళంగి, మల్లిమడుగు [illegible]లుగానే దెబ్బతిన్నది. [illegible] పత్రికలకు సంబంధించిన [illegible]న్మాణం పూర్తి అయి [illegible]ల్వల త్రవ్వకం మొద[illegible]నులు పూర్తి కావలసి [illegible]. ఈ స్థితిలో రెండు వేల [illegible] పొడవున డాము [illegible]పోయినది. డాముకు జరి[illegible]న్ని చూస్తే దాదాపు [illegible] అంతా - నిల్చివున్న [illegible]పం మినహా - తిరిగి [illegible]లసివున్నట్లు స్పష్ట[illegible]ర్శిది. ఈ ప్రాజెక్టు [illegible] నిర్మాణానికి నాలుగు [illegible]లత్తుల రూపాయిలు [illegible] అవుతుందని అంచనా [illegible]కు క్రిందటి నెల రాష్ట్ర [illegible] ఆంధ్రప్రదేశ్ లో [illegible]వ్యక్తులను గురించి వెల్ల[illegible]ధికార ప్రకటనను బట్టి [illegible] వరదగేట్లను అమ[illegible]పూర్తి అయి, నీరును [illegible] నిల్వ చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమాప్తమైనట్లు తెలిసింది. డాము నిర్మాణ సందర్భంలో వెనుకటి వర్షపాత ప్రమాణాన్నీ, నదీప్రవాహాన్ని ఇంజనీర్లు విచారించే యుండవచ్చును. ఈ సంవత్సరం విపరీత వర్షాలవల్ల ఈ ప్రమాదం సంభవించి యుండవచ్చును. వరదగేట్లు సక్రమంగా పనిచేసి యుండిన, అధికారులు ముందు జాగ్రత్తపడిన నష్టం ఇంత విపరీతంగా వుండకపోవచ్చును. ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రవీణులచే విచారణ జరిపించవచ్చును.

ఆదిలాబాదు జిల్లాలో అధిక వర్షాలవల్ల ఎక్కువ నష్టం జరిగినట్లు కన్పిస్తుంది. నష్టం వివరాలు తెలుసుకొనడానికికూడా వీలులేని పరిస్థితులు ఏర్పడినవి. రోడ్లకు అనేకచోట్ల గండ్లుపడినందున రాక పోకలకు ఆటంకం ఏర్పడింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, నీటి పారుదలశాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు డాముకు జరిగిన నష్టాన్ని పరిశీలించి తిరిగివచ్చిన తరువాత పూర్తి వివరాలు తెలియవచ్చును. వరదల్లో నష్టపడిన వారికి ప్రభుత్వం వెంటనే సహాయం చేయవచ్చును. వరద తీసిన వెంటనే జీవితావసరవస్తువుల రవాణాకు ఏర్పాట్లు జరుగవచ్చును.

కడెం డాముకు జరిగిన నష్టం గురించి మాత్రం సమగ్రమైన విచారణను జరిపించవలసి వుంటుంది. ఆంధ్ర ప్రదేశ్ లో డాముల నిర్మాణం గురించి ఇకముందు ప్రత్యేక శ్రద్ధ వహించవలసి వుంటుంది. నిర్మాణ పద్ధతులలో మార్పు లేమైనా అవసర మేమో ప్రవీణుల అభిప్రాయాలను తెలుసుకొనవలసి వుంటుంది. ఈవిషయాలన్నింటినీ ముఖ్యమంత్రి శ్రద్ధగా గమనిస్తారని ఆశిస్తున్నాము.

## జపాన్ సహకారం

### డాలరు ఋణం

### సంప్రదింపులు సాగుతున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: కాలవలను కొనేందుకు ఒక జపాన్ వ్యాపారసంస్థ ఇస్తానన్న డాలర్ ఋణాన్ని గురించి ఇప్పుడు సంప్రదింపులు జరుగుతున్నాయని లోక్‌సభలో శ్రీ రామకృష్ణ ప్రశ్నకు నాకా వాణిజ్యశాఖామంత్రి శ్రీ రాజ్ బహదూర్ లిఖితపూర్వకమైన సమాధానం ఇచ్చారు.

జపాన్ ప్రభుత్వం ఇస్తానన్న 1800 కోట్ల యెన్ ఋణాన్నీ, భారత ప్రభుత్వం అంగీకరించిందనీ, దీనిని నాకా నిర్మాణానికి వినియోగిస్తారనీ కూడా ఆయన తెలిపారు.

## అణుశక్తిప్రయోగంలో శిక్షణ

(1 వ పేజీ తరువాయి)

వాత అడుగగా, ఐదారు సంవత్సరాల కోర్సు పెట్టి శిక్షణ ఇస్తామని సోవియట్ ప్రభుత్వం తెలియపరచింది. ఇదివరకు పోస్టుగ్రాడ్యుయేట్ తరహా శిక్షణ అవునో కాదో స్పష్టంగా తెలియలేదు. ఇంకా యీ విషయమై ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. ట్రాంబే అణుశక్తి కర్మాగారంలో పని చేస్తున్న ఒక సీనియరు ఉద్యోగిని, రేడియో--కోబాల్ట్ విషయాలలో శిక్షణకోసమని సోవియట్ యూనియన్‌కు పంపిందడం జరిగింది" అని ప్రధానమంత్రి వివరించారు.

మరికొన్ని ప్రశ్నలకు జవాబు చెబుతూ, పరిపాలన, విద్య, విజ్ఞాన శాస్త్రం, నీటిపారుదల రంగాలలో ప్రవీణులను, భారతదేశం అనేక ఆసియా, ఆఫ్రికా దేశాలకు సహాయంగా పంపిందని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

ఒకప్పుడు ఒకానొక ఆఫ్రికా దేశం నిపుణుల ఉద్యోగులను 200 మందిని పంపించాలని భారతదేశాన్ని అడిగింది. "పరిపాలనకు సంబంధించినంత మటుకు మనకు బయటదేశాల ప్రవీణులెవరూ అవసరంలేదు. త్వరలోనే సాంకేతిక రంగంలోకూడా మనదేశానికి విదేశీ ఉద్యోగుల అవసరం ఉండకపోవచ్చునని ఆశిస్తున్నాను" అని ప్రధానమంత్రి అన్నారు.

# క్వెమాయ్‌మట్సూలరక్షణ పట్ల అమెరికా వైఖరి

## చైనా దాడిజరిపితే ఐసెన్‌హోవర్ నిర్ణయిస్తారని డల్లెస్ ప్రకటన

### శతఘ్ని కాల్పుల తగ్గుదల

వాషింగ్టన్, సెప్టెంబరు 1: చైనా భూభాగానికి సమీపంగా ఉన్న కోమింటాంగు అధీనంలోని క్వెమాయ్, మట్సూ ద్వీపాలపై చైనా దాడిచేస్తే వాటి రక్షణకు అమెరికా పూనుకొనేదీలేనిది అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నిర్ణయించవలసి ఉంటుందని విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు చెప్పారు.

శీత ఒంటారియోపై తొమ్మిదిరోజులు విశ్రాంతి తీసుకొని ఆయన వాషింగ్టన్‌కు తిరిగి వచ్చారు.

చైనా దాడిజరిపే పక్షంలో క్వెమాయ్, మట్సూ ద్వీపాల రక్షణకు అమెరికా పూనుకొంటుందా అని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా "ఇది అధ్యక్షుడు నిర్ణయించ వలసిన విషయం" అని శ్రీ డల్లెస్ చెప్పారు.

"ఫార్మోజా జలసంధి ప్రాంతం విషయంలో అమెరికా అంగీకరించిన బాధ్యతలు ఏమిటో అందరికీ తెలుసు. అంతకుమించిన బాధ్యతలు ఏమీ అమెరికాకు లేవు"అని శ్రీ డల్లెస్ అన్నారు. దాటిని వివరించడానికి ఆయన నిరాకరించారు.

(లాంగడ కోమింటాంగు ప్రభుత్వం లో జరుపుకొన్న ఒప్పందా న్ననుసరించి ఫార్మోజాను, పొరుగున ఉన్న పెస్కాడారెస్ ద్వీపాలను రక్షించే బాధ్యతను అమెరికా స్వీకరించినది. ఈ ఒప్పందం క్వెమాయ్, మట్సూ ద్వీపాలకు వర్తించదు.)

ఏమైనా క్వెమాయ్‌పై దాడిజరిగే పక్షంలో అమెరికా ఔదాసీన్యం వహించదని తెలుస్తున్నది.

## 'న్యూయార్క్ టైమ్స్' ప్రకటన

క్వెమాయ్ రక్షించడానికి అమెరికా నిశ్చయించినదని ఫిలిప్పీన్సు ప్రభుత్వానికి తెలియపరచినట్లు మనీలాలో అధికారవర్గాల వారు చెప్పారని 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక ప్రకటించినది.

చైనాదాడి జరిపే అవకాశం లేకపోలేదని ఇక్కడి అధికారులు భావిస్తున్నారు. అయితే అమెరికా మాత్రం యుద్ధంలోకి దిగకుండా మూలంగా వచ్చిన పరిణామాలను పరిశీలించిన మీదటనే చైనా ఒక నిర్ణయానికి రావాలని వారు చెబుతున్నారు.

కోమింటాంగు అధీనంలోని క్వెమాయ్, మట్సూ ద్వీపాలు ఆక్రమించు కొనడంలో చైనాకు రష్యా అన్నివిధాలా సహాయం చేస్తుందని 'ప్రావదా' ప్రకటించినది. ఇది అమెరికా ప్రభుత్వ అధికారులకు అందోళన కలిగించలేదు.

అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రస్తుతం కొడ్ ద్వీపంలోని న్యూపోర్ట్‌లో ఉన్నారు. దూరప్రాచ్య పరిస్థితిగురించి ఆయనతో సంప్రదించడానికి శ్రీ డల్లస్ ఈ వారంలో అక్కడికి వస్తున్నారని అధికారులు చెప్పారు.

## బ్రిక్కర్ వ్యాఖ్య

హాంకాంగ్, సెప్టెంబరు 1:— ఇటీవల క్వెమాయ్ ద్వీపసమూహంపై కొత్తఘ్ని కాల్పులు జరిపి చైనా తన దురాక్రమణ బుద్ధి ప్రదర్శించుకొన్నదని అమెరికా పదాతి బలాళి మంత్రి శ్రీ విల్బర్ బ్రిక్కర్ నేడు చెప్పారు.

శ్రీ బ్రిక్కర్ తైపేనుంచి విమానంలో ఇక్కడికివచ్చారు. విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో గోష్ఠిలో చైనా ఉద్దేశం ఏమిటో తనకు తెలియదని, చైనాయే తన ఉద్దేశ్యాలను వెల్లడి చేయవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

"గతంలోవలెనే స్వతంత్ర రాజ్యాల రక్షణకొరకు ఇకముందు కూడా అమెరికా ఫార్మోజాచేతులు కలిపి కృషి చేయుగల"నని శ్రీ బ్రిక్కర్ అన్నారు.

ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా కోమింటాంగ్ సైన్యాలకు సహాయంగా ఫార్మోజాలో అమెరికా సేనలు దిగడం అవసరమా అని విలేఖరులు ప్రశ్నించారు. అది చాలావరకు ఇప్పటి సంఘటనల పరిణామంపై ఆధారపడి ఉన్నదని శ్రీ బ్రిక్కర్ సూచించారు.

"అమెరికన్ సైనిక సలహాదారులు పరిస్థితిని చాలా శ్రద్ధతో పరిశీలిస్తున్నారు. తైవాన్ (ఫార్మోజా) విషయంలో అమెరికా తన బాధ్యతలనుంచి తప్పించుకొనడం లేదు"అని ఆయన అన్నారు. క్వెమాయ్‌నుంచి అమెరికన్ సైనిక సలహాదారుల్ని ఉపసంహరించడ లేదని శ్రీ బ్రిక్కర్ ప్రకటించారు.

ఆయన ఇక్కడ రెండురోజులు గడిపి, ఇతర ఆగ్నేయాసియా దేశాలు దర్శించి, సెప్టెంబరు 15 వ తేదీకి అమెరికాకు తిరిగి వెళ్తారు.

## చైనా శతఘ్ని కాల్పులు

తైపే, సెప్టెంబరు 1: కోమింటాంగు అధీనంలోని క్వెమాయ్‌ద్వీపంపై చైనా సైన్యాలు ఈ వేళ సామూహికంగా శతఘ్ని కాల్పులు సాగించినవి. ఈ పదిరోజుల్లోను శతఘ్ని కాల్పులు ఇంత తక్కువగా జరగడం ఇదే మొదటిసారి.

మొదటి ఏడు రోజుల్లోను చైనా శతఘ్ని దళాలు క్వెమాయ్ ద్వీపాలపై 1,25,000 షెల్స్ కురిపించినవి శనివారంనాడు, ఆదివారంనాడు కూడా శతఘ్ని కాల్పులు తగినవి.

ఆ ద్వీపాలపై నేటి ఉదయం 145 షెల్స్, సాయంకాలంనుంచి 84 మాత్రమే పడినవి.

దూరప్రాచ్యంలో శాంతికి భంగం కలిగించవద్దని అమెరికా మంత్రి శ్రీ విల్బర్ బ్రిక్కర్ చైనాను హెచ్చరించారు. ఆయన నిన్న ఇక్కడ కోమింటాంగుఅధ్యక్షుడుజనరల్ చియాంగ్ కైషేక్‌తో సంప్రదించారు.

క్వెమాయ్, మట్సూ ద్వీపాలపై దాడిజరిపితే పోరాటం పరిమితం కావచ్చునని చైనా ఊహించడం చాలా ప్రమాదకరమని అమెరికా ఇటీవల ప్రకటించినది.

"కమ్యూనిస్టు చైనా ఈ హెచ్చరికను త్రోసి పుచ్చితే కాబాలసే దానిని ఉల్లంఘించినట్లు అమెరికా ప్రభుత్వము ప్రజలు భావించగల"నని శ్రీ బ్రిక్కర్ పత్రికావిలేఖరులతో చెప్పారు.

ఈ వేళ కురుస్తున్నగాలి చిరు చలిగా ఉన్నది. ఆ కారణంచేత క్వెమాయ్ ద్వీపాల్లోని సైన్యాలకు ఫార్మోజా నుంచి కోమింటాంగు ప్రభుత్వం చేస్తున్న సరఫరాలకు అంతరాయం కలిగినది.

## ఈజిప్టు కార్మికనాయకుల సహాయం

కైరో, సెప్టెంబరు 1: చైనా సైన్యంలో చేరి "ఫార్మోజా విముక్తికి పోరాడడానికి సిద్ధంగా" ఉన్నట్లు ఈజిప్టులోని కార్మికులు తెలియజేశారు. ఈ విషయం తెలియజేస్తూ ఈజిప్టు కార్మిక నాయకుడు శ్రీ ఇబ్రాహీం షుక్రీ ఒక లేఖ వ్రాశారు. ఈ లేఖను ఈజిప్టు కార్మిక సంఘాల కార్యాలయం పత్రికాముఖంగా ప్రకటించినది.

## పాక్ రూపాయికి 'స్టెర్లింగ్' ప్రతిపత్తి

### వాణిజ్యవర్గాల వ్యాఖ్యానం

బొంబాయి, సెప్టెంబరు 1: పాకిస్తాన్ రూపాయిని, స్టెర్లింగ్ ప్రాంతం ద్రవ్యాలతో సమాన స్థితిలో పెట్టడంవల్ల, రెండు దేశాలమధ్య జరుగుతున్న వ్యాపారంవల్ల ఏర్పడే లావాదేవీలు, భారతదేశం పాకిస్తాన్‌కు ఎక్కువ మొత్తం చెల్లించవలసిన అవసరం ఏర్పడకుండవచ్చునని బొంబాయి వ్యాపార వర్గాలవారు భావిస్తున్నారు.

ఇప్పటివరకు రిజర్వుబ్యాంకు పాకిస్తాన్ రూపాయలను ఒక రేటు ప్రకారం కొంటూ వచ్చింది. కాని సెప్టెంబరు 2 నుంచి ఈ పాకిస్తాన్ రూపాయిని ఇతర స్టెర్లింగ్ ప్రాంతం ఇతర ద్రవ్యాల స్థాయిలో పెట్టి, ఆ ప్రకారమే వ్యాపారపు లావాదేవీలను పరిష్కారం చేసుకొనవలసి వుంటుందని అ రిజర్వు బ్యాంకు ప్రకటించింది. స్టెర్లింగు ప్రాంతంలో వివిధ ద్రవ్యాల ధరలు స్టెర్లింగు ద్వారా అభివ్యక్తం అవుతూ వుంటాయి. ఆ స్టెర్లింగు ధర మార్కెట్టులో దాని బలాన్ని, అ బలాన్ని బట్టి నిర్ణయం అవుతూ వుంటుంది. ఇప్పుడు భారతదేశం, పాకిస్తాన్‌తో లావాదేవీలన్నింటిని, మార్కెట్టులో స్టెర్లింగు పలికే ధరప్రకారమే, పాకిస్తాన్ రూపాయల విలువను నిర్ణయించుకొని, ఆ ప్రకారం తేల్చుకోవలసి వుంటుంది.

భారతదేశం పాకిస్తాన్‌ల మధ్య సాలుకు 20 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. ఇందులో పాకిస్తాన్‌కు మన ఎగుమతులు 7 కోట్ల రూపాయలు; దిగుమతులు 20 కోట్ల రూపాయలు. అంటే వాణిజ్య శేషం భారతదేశానికి అనుకూలంగా లేదని అర్థం. అందువల, ఇప్పుడు చేసుకున్న ఏర్పాటువల, మన వర్తకులకు ఆటోలాభం ఏమీ కల్గదని, కలిలాభం అంతా ఎక్స్ఛేంజి బ్యాంకులకు మాత్రమే కలుగుతుందని ఈ వ్యాపారులు అంటున్నారు.

## బొంబాయి మార్కెట్

బొంబాయి, సెప్టెంబరు 2:

| | |
|---|---|
| వెండి-100 తులాలు- రు | 186-10-0 |
| బంగారం - తులం - రు | 108-1-0 |
| నవరసు - రు | 71-4-0 |

# చైనాలో దమనవీతి: బోర్బా సమీక్ష

[నిల్సు స్టెఫన్సన్]

ఇటీవల పెకింగ్ యుగోస్లావియా మీద అదేపనిగా కటువైన దుష్ప్రచారం సాగిస్తుండటంతో యుగోస్లావ్ పత్రికలకు కొపంవచ్చి కమ్యూనిస్టు చైనాకు సంబంధించిన సభ్యులకొన్ని బయటపెట్టినవి. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం "మితవాద వ్యతిరేక" ఉద్యమంపేరిట జరిపిన కొండను ఈ సందర్భంలో యుగోస్లావ్ పత్రికలు బయట పెట్టినవి.

కమ్యూనిస్టులఅధీనంక్రిందగల చైనా వ్యవహారాలు బెల్‌గ్రేడ్ వారికి బాగా తెలుసును. ఇటీవల కొన్ని నెలల క్రిందటటిటో వ్యతిరేక దండయాత్ర ప్రారంభించేవాటివరకు పెకింగ్ యుగోస్లావియాను "పోదరదేశం"గా భావించేది.

ప్రస్తుతం చైనాను గురించిన యుగోస్లావ్ భావాలు బెల్‌గ్రేడ్ వార్తాపత్రిక 'బోర్బా'లో ప్రచురితమైనవి. 1958 జూన్ 21 వ తేదీన బెల్‌గ్రేడ్ రేడియో వీటిని ప్రచారంచేసింది.

ఆ రేడియో ఇట్లా తెలిపింది: "చైనాలో 1957 జూన్ నుంచి పెద్దఎత్తున మితవాది వ్యతిరేకపోరాటం సాగుతున్నది. ఈ ఉద్యమం మొదట కొద్దికొద్దిగానే ప్రారంభిమైంది ... రానురాను బాగా తీవ్రమవుతూ వచ్చింది.

"రాజకీయ, సిద్ధాంత సంబంధమైన విప్లవంవల్ల ఈ దాడి ముమ్మందుగా మేధావులమీద జరిగింది. మేధావులను మూడుపద్ధతులక్రింద విభజించారు. అతివాదులు;అటూ యిటూ ఊగిసలాడుతూ ఉండేవారు; మితవాదులు అని విరిని పేర్కొన్నారు. ఊగిసలాడే మధ్యస్థంవారిని కాపాడేటందుకు మితవాదులనే బాళ్ళను ఎదుర్కోవాలన్నారు.

"కనుక వెంటనే మితవాదులందరినీ విప్లవ వ్యతిరేకులని ప్రకటించారు. వీరిపై దండయాత్ర అరికాలంలోనే అన్ని విశ్వవిద్యాలయాలకు,సాంస్కృతిక, కళాకార సంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు విస్తరిల్లింది. ఈ దాడిలో ఒక్కరినికూడా విడిచిపుచ్చటం జరగలేదు."

బొర్బా పత్రిక ఇట్లా వ్రాసింది. "అనేకమంది మేధావులను మూకఉమ్మడిగా కాయకష్టం చేయటానికి పంపటం ప్రారంభిమైంది. ఈ దాడికి చాలామంది పార్టీ కార్యకర్తలుకూడా గురైనారు.

"ప్రజల జీవితాలను గురించి ప్రత్యేకంగా తెలుసుకోటానికనిచెప్పి మొదట రదయితలను, చిత్రకారులను తదితర కళాకారులను రెండేళ్ళు మొదలు ఏడేసి ఏండ్లవరకు కాయకష్టం చేయంపంపారు. ఈ విధంగా సోషలిస్టు వాస్తవికవాదాన్ని సాధిస్తామనుకొన్నారు."

"ఈ విప్లవ వ్యతిరేకులనే వారిని తొలగించే కార్యక్రమంలో అందు కోసమని ప్రత్యేకశిక్షణ పొందిన 7,50, 000 మంది పాల్గొన్నారు. వీరు గాక కొన్ని లక్షలమంది పార్టీ కార్యకర్తలుకూడా ఈ ఉద్యమంలో పని చేస్తున్నారు. అధికారులు తెల్పిన విప్లవకమ్యూనిస్టు పార్టీలో చేరగలిగారు. 8,000 మంది ఇటువంటి వ్యక్తులు యంగ్ కమ్యూనిస్టులీగ్ (కమ్యూనిస్టు యువజనసంఘం)లో చేరగలిగారు. కేంద్రస్థానాలలో 220 మంది కరుడుగట్టిన విప్లవ ప్రతీపశక్తులు తెలుసుకోవటం జరిగింది." అనికూడా ఈ ప్రచారకుణకుంత్రి చెప్పాడు.

'బోర్బా' పత్రిక 'ఊగిసలాడేవర్గం' అని చెప్పినవారిని గురించి చైనా కమ్యూనిస్టు అధికారిక పత్రిక 'పీపింగ్ డ్యూపులు డెయిలీ'కూడా వర్ణించింది. 1957 సెప్టెంబరు 18 వ తేదీన యీ డెయిలీ పత్రిక, మేధావులలో అతివాదులవదగినవారు 30, 40 శాతం కంటే లేరనీ, అధిక సంఖ్యాకులు "మధ్యేమార్గాముల"నీ కొనాగుమకాలేక 10 శాతం వాళ్ళను పూర్తిగా నిర్మూలించి వేయటమూ లేదా వాళ్ళను పార్టీతత్వం బుర్రకెక్కించటమోజరగాలనీ వ్రాసింది.

మీకియాంగ్ రాష్ట్రంలో రాష్ట్ర గవర్నమెంటులోనూ అనేకమంది అధికారులను బర్తరఫుచేసిన సంగతిని ప్రభుత్వనిర్వహణలో గల కమ్యూనిస్టు చైనా న్యూస్ ఏజెన్సీ అనే వార్తాసంస్థ 1957 డిసెంబరు 26 వ తేదీన తెలిపింది.

బోర్బా ఇంకా కొన్ని విషయాలు కూడా తెలిపింది:

"చైనా కమ్యూనిస్టు పార్టీ 8 వ కాంగ్రెసు ద్వితీయ సమావేశం ఈ మితివాది వ్యతిరేక ఉద్యమాన్ని గురించి ఆమోదించటమేగాక గురించి తీవ్రతరం చేసింది. మితవాదుల చారిత్రక కక్షులపవ్యతిరేకులనీ, పాత్రాజ్యవాదపు ఏజెంటనీ, కనుక వాళ్ళమీద కొత్తగా తీవ్రతరమైన పోరాటం కొనసాగాలని

(రేపు చూడండి)

## 'మహాసంప్రోక్షణ'

ఆర్యా, శ్రీ వేంకటాచలపతి ఆనంద నిలయ మహాసంప్రోక్షణ, కుంభాభిషేకమహోత్సవములు యీ నెల తే18వ తేదీ మొదలు 27వరకు తిరుమల కొండయందు మహావైభవోపేతముగా జరిగిన విషయము పాఠకులకు విదితమే. మహాసంప్రోక్షణ సందర్భములో అనేక సీమాదులను నుండి అనేక లక్షలభక్తులు దర్శనమునకు వచ్చిరి. మహాసంప్రోక్షణ విధానము, ఆగమపేత్తలగు మహాపండితులు అనేకమంది పలుమూలలనుండి వచ్చి, విద్యుక్తవిధుల నిర్వర్తించిరి. వేదవిహిత మైన మహాసంప్రోక్షణ విధాన ప్రాశస్త్యము మహోత్కృష్టమైనది. మహాశక్తి సమన్వితమైన, జీవ, మూర్తి ఆవాహన, ప్రతిష్ఠాపన విధానములు, మహామాయాసమన్వితమైన, అదిశక్తి పరమై, మహాబలిదాన అఖండ దీప్తి రాధన, పరిత్రజన, హోమ, పూర్ణాహుతి అఖండ రాధాన, పుష్పాభిషేకము, నిత్య కైంకర్యములు యథాస్థానమందు ప్రధానాచార్యులు దాన, జప, హోమ సమర్పణలు విశేష ప్రాధాన్యములై యున్నవి. అందు ముఖ్యము దానము. దానిలో అన్నదానము శ్రేష్ఠము. మానిత్యాన్న, మానిస్సుల అర్పణ భూతిత్రిప్తిలేక భగవదార్పణము కాదు. సామాన్య, తీర్థ, తిరుపాళ్ళు, పుష్పవాదులయందు, భిద్రాద్రి, శ్రీశైల, కోటేశ్వర (కోటప్పకొండ) మొదలగు క్షేత్రములయందు, అఖండ అన్నదానము చేసి భూతిత్రిప్తి కలిగించి, తిరుపతి యెల్ల రెరిగినది.

ఆనంద నిలయ, మహాసంప్రోక్షణ, కుంభాభిషేక, మూర్తి నిర్జరశాశ్వతవాదు, పరాశక్తి పరమైన, యీ విధానమునకు అఖండ అన్నదానము అప్రధానమగుట కొనదగియము. సకలప్రకృతి జప,హోమ అనుష్ఠాన,లోపములన్నియు అన్నదానమువలన సమసిపోవుచున్నవి.

ఎక్కడ ఎటి పెద్ద, చిన్న, ఆలయ, గోపుర, మూర్తి, కలశ, కుంభాభిషేక, సంప్రోక్షణలు జరిగినను, అఖండ అన్నదానము జరుగుట ఎల్లరకు విదితమే.

ఈ సందర్భములో వచ్చిన అశేష జనులకు వసతిసౌకర్యములు కలిగించుట కష్టము. స్వామిదర్శనాదులయందు కూడా, నిర్దిష్టమైన ప్రణాళికలేక, అధికారుల అధీష్టములకు, అధికార అనధికార ప్రముఖుల ఆదరాభిమానములనే గురించుకొని, పసిపిల్ల బాలాదివృద్ధులు పుడయము మొదలు అనేకగంటల తరములు 80 సెంట్లు మన్యం ఇచ్చారు. బడి, అన్నాహారములులేక, స్వామి సేవకై బాధపడి, స్వామిదర్శనముచేసి, బయటపడినకొందరు, తుదకు దర్శనము లభింపక నిరాశచెందిన, అభాగ్యుల, అదృష్టమునకు అలయపాలనాధికారుల ఔచిత్యమే అని చెప్పకతప్పదు. రక్షక భటులు, అధికారులు, వారికి శిక్షి మించి, అత్రిపతుపాటిము చూపినను ప్రజలకోపాటు పరిపాలనాధికారుల అవకతవక వుత్తరువుల ఔదలజాల్చి అశేషప్రజలను అదుపులోపెట్టి సేవచేసినందుకు అభినందనీయులు. బాలభిక్షబృందము బీదూడని వారు గాన, "ఉడతాధిక్షి"గా సేవచేయుట ప్రశంసాపాత్రము. గౌరవనీయులూ మంత్రివరేణ్యులూ విచ్చేసియున్నను, తగిన బందోబస్తులేకుండుట విచారకరము.

విజ్ఞులైన వైద్య ప్రముఖులు, ఉచార హృదయులగు వాతిలవలన సేకరించిన ధనముతో వారివంశీకులకైనను, యీ పదిరోజులు సత్రమునడిపి అన్నదానము చేయుటవలన, యితరులకు కొంతవరకైనను యిబ్బంది తగ్గినది. ఇతర కులములలో అట్టి సహకారము లేదనుటకు యీ వదాన్యత్వమే నిదర్శనము. ముఖ్యముగా తైర్తికులు దర్శనమునకుపడు అవసరకు కారణము లేకపోలేదు. శ్రీ వెంకటేశ్వరుని, కృపాదృష్టి, కరుణాకటాక్షవీక్షణములుకూడా "నీరు పల్లమెరిగి" నట్లే పడచుచున్నవి. అందుకే వాగ్గేయకారక చక్రవర్తి మహాభక్త శ్రీ తాళ్ళపాక అన్నయ్య, "తిరతీయగరాదా, తిరుపతి వెంకటరమణ," అని నుడివియున్నారు.

తిరుమల, రాధాకృష్ణ.

* * *

## తాడికొండ వేణుగోపాల ఆలయం

ఆర్యా, గుంటూరు జిల్లా తాడికొండ గ్రామములోని శ్రీ వేణుగోపాలస్వామి యితీవల కొన్ని ఏండ్లుగా అలంకారములు గాని, సేవలు గాని, కళ్యాణోత్సవములాంటి ఇతర వేడుకలు గాని జరుగుటలేదు. ప్రతి యేటా భోగిరథ పౌర్ణమి నుండి శ్రీ నృసింహస్వామి, శ్రీరామ పౌర్ణమి నుండి శ్రీ నృసింహస్వామి, వైశాఖ పౌర్ణమి పుష్కరిణి భావన్నారాయణ స్వామిని, తాడికొండ వేణుగోపాల స్వామిని కళ్యాణోత్సవములు జరుగుట పరిపాటి. అర్చకులకూ, ధర్మకర్తలకూ కొన్ని ఏండ్లుగా దావాలు పడుతున్నందున్న కారణంగా నేమి, కలాలవారీ నేపథ్యలు నిర్ణయింపబడినప్పటికీ గ్రామస్థుల విభిన్నాభిప్రాయముల కారణంగా నేమి దేవాదాయశాఖ తగినంత శ్రద్ధ చూపలేకపోవటంవల్ల నేమో, యీ పరిస్థితులు తలెత్తినవి. పరిసర గ్రామములనుండి వేలాది ప్రజలు వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవాలకు వచ్చెడివారు. ముఖ్యముగా "పొన్నమాను" "రథోత్సవములకు తీర్థప్రజ వచ్చెడివారు. యథాశక్తిగా ఆయా తెలవాడ్లు వారికివలకు బుట్టబొమ్మలు, పండరి భజనలు, నాగస్వర కచేరీలు, బ్యాండు మేళములు, మరియు మందు పాతూ గ్రి తదితర అవకాశాలను వినియోగించి ఉత్సవములను బ్రహ్మాండంగా జరుపుచుండెడివారు. అనేక దుకాణ దారులు పై ఉత్సవములపై ఆధారపడి ఉండెడివారు.

శా॥ శ॥ 1017 లో అనగా ఇప్పటికి 868 సంవత్సరములక్రిందట తాడికొండ శ్రీశైలపతిగారు గ్రామము వెలుపల కొండమీద మల్లికార్జునస్వామివారిని, గ్రామంలో వేణుగోపాలస్వామివారిని ప్రతిష్ఠించారు. 1226 వ ఫసలీలో అనగా 140 సంవత్సరముల క్రితం రాజా శ్రీ మానూరు వెంకటేశ్వరరావు 88 ఎకరములు 80 సెంట్లు మాన్యం ఇచ్చారు. ఇతరులవలన ఎ. 1-50 సెంట్ల భూమి లభించింది. గుంటూరు వాస్తవ్యులు శ్రీ మదన గోపాలస్వామి ఎ. 2-50 సెంట్లు ధనార్పణ సేవకింద యిచ్చారు. ఆలయం క్రింద వున్న మొత్తం భూమి ఎ. 87-39 సెంటు. ఆలయానికున్న వస్తుసామాగ్రి: ఉత్సవ విగ్రహములు 8, పొన్నవాహనం, ఏనుగువాహనం, శేషవాహనం, గరుడవాహనం, అంజనేయవాహనం, గుఱ్ఱం, పాలకీ, చిలువపప్పరం, రథం, ఉత్సవములు, ఆయా తెలుగు: మొదటిరోజు అంకురార్పణ ఉత్సవము-యాదవులు. రెండవరోజు హనుమంతి వాహనము-తెలగవారు. మూడవరోజు-పొన్నమానుసేవ - రెడ్లు. కళ్యాణోత్సవము, ఏనుగువాహనము, గరుడసేవ, రథోత్సవము-కమ్మవారు. గుఱ్ఱం-బ్రాహ్మణులు. దాదాపు 100 సంవత్సరములనుండి తొమ్మిది రోజులు దీక్షతో ప్రతి సంవత్సరము వైశాఖమాసములో కళ్యాణోత్సవములు జరుగుచుండెడివి.

ఇటీవల సుమారు నె

## పనిలేక తీసివేసిన కార్మికుల స్థితి

### త్వరలో త్రైపాక్షిక సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కీలకమైన ప్రాజెక్టులకు ఉక్కు, తదితర సామగ్రి తగినంత లభించనందువల్ల, పనిలేక తొలగించిన కార్మికుల సంగతి చర్చించడానికి త్వరలో త్రైపాక్షిక సమావేశం జరుగుతుందని కార్మిక ప్రతినిధులు, పారిశ్రామిక యజమానుల ప్రతినిధులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇవాళ లోక్ సభలో చెప్పారు.

బరన్ అండ్ కంపెనీ (కలకత్తా) లో 1100 మంది కార్మికులను తొలగించిన సందర్భంలో ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ శ్రీ లాల్ బహదూర్ ఈ సంగతి చెప్పారు.

## కార్మిక కుటుంబాల జీవన పరిస్థితులు

### గుంటూరు, హైదరాబాదు గూడూరులలో పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: ఫ్యాక్టరీలలోనూ, గనులలోనూ, తోటలలోనూ, పనిచేసే కార్మికుల కుటుంబ జీవన పరిస్థితులను పరిశీలించేందుకు భారత ప్రభుత్వం దేశంలో ఏభై కేంద్రాలలో సర్వే ప్రారంభించిందని కేంద్ర కార్మికశాఖ నేడు ప్రకటించింది.

సర్వే జరిగే యీ యాభై కేంద్రాలలోనూ గుంటూరు, హైదరాబాదు, గూడూరు ప్రాంతాలు ఉన్నాయి.

కార్మికులు జీవనస్థితిని గురించి తెలుసుకునేందుకూ, వివిధ కేంద్రాలలో కార్మిక తరగతుల వాడకం వస్తుధరల సూచికలను ఒకే ప్రాతిపదికపై తయారుచేసేందుకూ యీ సర్వే జరుగుతుంది. దేశానికంతకూ కూడా వర్తించే కార్మిక తరగతులవాడకం వస్తుధరల సూచికనుకూడా తయారుచేస్తారు.

ఒక ఏడాదిపాటు జరిగే యీ సర్వేను జాతీయ నమూనా సర్వేసంస్థ నిర్వహిస్తుంది.

ఈ సర్వేలను జరపడంతో సహకరించినందుకు ఇందుకు సంబంధించిన కరాలవారిని భారత ప్రభుత్వం కోరుతోంది.

## ఆహార సమస్య: కాంగ్రెసుపక్ష విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

లని కోరుతూ పార్లమెంటు ఎదుట ప్రజాసోషలిస్టుపార్టీకి, హిందూ మజ్దూర్ సభకు చెందిన ఐదువందలమంది కార్యకర్తలు నేడు ప్రదర్శన చేశారు.

పిరికి ఢిల్లీ ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అహమ్మద్ బాయ నాయకత్వం వహించారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు అందజేసేందుకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆశోక్ మెహతాకు ఈయన ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ఆహార సమస్యపాలి సమస్య కాదనీ, ఇది జాతీయ సమస్యలనీ, అందువల్ల దీనిని ఆ దృక్పథంతోనే పరిశీలించాలనీ ప్రదర్శకులనుద్దేశించి శ్రీ మెహతా చెప్పారు. తన ప్రజలకు ఆహారం పెట్టడం ప్రజాప్రభుత్వ ప్రధాన కర్తవ్యమనీ, కాని ప్రస్తుత ప్రభుత్వం ఈ విషయంలో తగుచర్యలు తీసికొనకపోవడం దురదృష్టమనీ అన్నారు.

## చైనాలో దమననీతి

(4 వ పేజీ తరువాయి)

కాంగ్రెసు తనఅభిప్రాయం ప్రకటించింది. ఈ కాంగ్రెసు 1958 మే 28 వ తేదీన ముగిసింది."

చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రముఖులలో రెండవవ్యక్తి అనదగిన లియూ షావోషి అందజేసిన నివేదికను బోర్బా పత్రిక ఉటంకించింది. ఈ నివేదికను న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ (అధికార వార్తాసంస్థ) 1958 మే 26 వ తేదీన విడుదలించింది. లియూషావోకాంగ్రెసుకు అందజేసిన ఈ నివేదికలో ఇట్లా చెప్పాడు: "...మనకు మన శత్రువుకు మధ్య ఈ వ్యతిరేకత తీవ్రమైన జీవన్మరణపోరాటం అవుతున్నది. 1957లో బూర్జువా మితవాదులు ప్రారంభించిన విమర్శలో అంతరార్థం ఇదే...కనుక మనం ఈ బూర్జువా మితవాదులకు వ్యతిరేకంగా, సుదీర్ఘమైనపోరాటం పదే పదే సాగించడానికి సిద్ధపడవలసి ఉంటుంది."

బోర్బాపత్రిక 1956 సెప్టెంబరులో జరిగిన ఎనిమిదవ పార్టీ కాంగ్రెసు తొలి సమావేశాన్ని ఉదహరించింది. ఆనాడు చైనా కమ్యూనిస్టులు ఆత్మవిశ్వాసంతో సంతృప్తిగా ఉన్నారు. చైనాలో వర్గపోరాటం దాదాపు ముగిసిపోవేసి ఆ సమావేశంలో చైనా కమ్యూనిస్టులు చెప్పుకున్నారు. దీనిమీద బోర్బాపత్రిక ఇట్లా ప్రశ్నించింది:

"ఇది ఎలా సాధ్యం? చైనా ప్రధాన వ్యతిరేకతలను గురించి ఎనిమిదవ కాంగ్రెసు తొలి. మలి సమావేశాల మధ్య ఇంత పరస్పర విరుద్ధమైనభావాలు ఏర్పడటం ఎట్లా జరిగింది? దీనినిబట్టి అసలు చైనాలో యేమి జరుగుతున్న' దన్న ప్రశ్న ఉదయించటంలేదా?"

## ప్రజలలో అసంతృప్తికి కారణం

### రహదారుల మంత్రి వివరణ

ఖమ్మంమెట్టు, ఆగస్టు 30: ఈనాడు దేశంలో ఏవ్యక్తికి తనపరిస్థితిపట్ల సంతృప్తి లేకపోవటం విచారకరమనీ, దేశ సంపదను అభివృద్ధి పరిచేందుకు ప్రతివారు తమవృత్తి ప్రాముఖ్యాన్ని గుర్తించినట్లయితే ఈ అసంతృప్తి ఉండదనీ, రాష్ట్రరహదారులమంత్రి శ్రీ ఎం. నరసింగరావు ఈనాడు ఉదయం శ్రీ రామభక్త గంటాల బారాయణరావు, కళాశాల విద్యార్థుల సాంఘిక సేవాసమితికి ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

కళాశాల పాలకవర్గం తరఫున ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. కోదండరామారావు, శ్రీయుతులు ఎం. వి. ఐ. ఆర్. శర్మ, రావులపాటి జానకి రామారావు అధ్యక్షత వహించారు. కుమారి కె. శ్రీ లక్ష్మీబృందం ప్రార్థన గీతం గానంచేశారు. శ్రీ కోదండరామారావు కళాశాల నివేదికను సమర్పించారు. మంచి పరీక్షాఫలితాలు పొందడంలో ఈకళాశాలకు తెలంగాణాలో ద్వితీయస్థానం లభించిందనీ, ప్రస్తుతం భవనాలు లేక ఎదుర్కొంటలసిన వస్తున్న ఇబ్బందులు త్వరలో తీరగలవనీ చెప్పారు. సాంఘిక సేవాసమితి కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. నరసింహారావు సమితికి సంబంధించిన వివరాలను తెలిపారు.

శ్రీ మందుముల నరసింగరావు తమ ఉపన్యాసంలో ఇలాఅన్నారు:"ఉపాధ్యాయుల ప్రవర్తనపై విద్యార్థులపురోభివృద్ధి ఆధారపడివుంటుంది. ఇక్కడి పరిస్థితులు చాలా సంతృప్తికరంగా ఉన్నాయి. మా విద్యాభ్యాస కాలం దేశం ద్యాసంలో వుండగానే గడిచింది. కాని ఇప్పుడు మీరు స్వతంత్ర భారతంలో విద్యాభ్యాసం చేస్తున్నారు. మీరు అదృష్టవంతులు. ఆనాటిమా నూనికీ నీతి, ఈనాటిమీమన సత్వానికీ చాలా తేడావుంది. స్వతంత్రభారతులు కాబోయే విద్యార్థులు, తమ బాధ్యతలను గుర్తించడం ముఖ్యం. నేటి మన అవసరాలన్నీ ఈ బాధ్యతలు గుర్తించకపోవడం వల్లనే వస్తున్నాయి. ఏ వృత్తిలో వున్నవారికైనా తమ ఉద్యోగవృత్తులపట్ల సంతృప్తివుండాలి. ఇది నేడు లోపించింది. ఇంకా గొప్పగా పనిచేయాలి సుఖపడాలన్న ఆశ ప్రజలలో వుంది. దేశోన్నతి, సామాజికాభివృద్ధిలో తమవృత్తి ప్రాముఖ్యాన్ని అర్థంచేసుకుంటేనే సంతృప్తి లభిస్తుంది. విజ్ఞానంకోసమే విద్యాభ్యాసం, కాని ఉద్యోగం కోసరంకాదని గుర్తించి సంతరతరకూ కళాశాలలు నిస్వార్థయోజనమేనని నా అభిప్రాయం."

"సంఘసేవా పద్ధతుల స్వరూపం మారిపోవటికి ప్రాచీనకాలంనుండీ ఇది మనదేశంలోవుంది. స్వయం సేవలోని ప్రయోజనాన్ని, శ్రమదానమనీ గమనించాలి. సమాజపరిస్థితులూ, కష్టాలూ అర్థంచేసుకొని నివారణమార్గాలు వెదకాలి. విద్యార్థి శక్తులు కళాశాలలో చేరి క్రమశిక్షణను అలవరచుకోవాలి. విద్యార్థినులు గ్రామీణమహిళా జీవితంలో అభివృద్ధికి కృషిచేయాలి. కారికక్రమాన్ని ఏవిధంగా చూడాలో తెలియాలి. కర్రపెత్తనం పదతివదిలి కార్యరంగంలో బాధ్యతలు నెరవేర్చాలి." శ్రీ చెరుకు వాడ వెంకటనరసింహం పంతులు విద్యార్థుల కర్తవ్యాన్ని వివరించారు.

(స్వ. వి.)

## దసరా ఉత్సవాలకు నాటకపోటీలు

ప్రొద్దుటూరు, ఆగస్టు 28: దసరా మహోత్సవాలలో నాటిక, నాటకపోటీలు జరిపేనిమిత్తం నాటక కళా పరిషత్తు నేర్పాటుచేసేందుకు పట్టణంలోని కళాకారులు శ్రీ జాటూరు వేమయ్య అధ్యక్షతన సమావేశమై శ్రీ రాయల నాటకపరిషత్తు పేరుతో వ్యవహరించటానికి ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ కొప్పరపు సుబ్బరావు అధ్యక్షులు, శ్రీయుతులు జాటూరు వేమయ్య, టి. నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు, శ్రీయుతులు పి. వి. సుబ్బరాయుడు, బి. సుబ్బరాయుడు, కార్యదర్శులు శ్రీ వి. ఆదినారాయణప్ప కోశాధికారి శ్రీయుతులు ఇంజనూరు సుబ్బన్న, పి. నరసింహులు, చౌడం బాలయ్య, కొప్పర్తి రామలింగయ్య, వేంపల్లె వెంకటసుబ్బారెడ్డి, దండు వెంకటజారాయణ, కార్యనిర్వాహక సభ్యులు.

అక్టోబరులో దసరా ఉత్సవాలలో నాటిక, నాటకపోటీలు జరుపుటకున్నూ, ఆంధ్రదేశంలో ఏ నాటక సమాజమైనా యిందు పాల్గొనవచ్చునని అప్పట్లో రాయలసీమకు చెందిన ప్రఖ్యాత సినిమానటకారులను ఆహ్వానించాలని నిశ్చయించారు.

పోటీలలో పాల్గొనదలచిన సమాజాలు దరఖాస్తులు సెప్టెంబరు 20 తేదీలోగా పంపించాలని, ఏ సమాజం పోటీ జరుగుతుందో ఆరోజు ఆ సమాజ సభ్యులకు ఉచిత భోజనవసతులు కల్పిస్తానీ, వివరాలు శ్రీ పి. వి. సుబ్బరాయుడు (కార్యదర్శి) తెలియజేసేందుకు అధికారమిస్తూ తీర్మానించారు.

## ఐతిహాసిక గ్రంథనిలయ సమగ్రశాసనం

### భారతప్రభుత్వం రూపొందించే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: ఐతిహాసిక గ్రంథనిలయం సందర్భంలో సమగ్రమైన శాసనాన్ని రూపొందించేసంగతిని భారతప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తోందని విద్యాశాఖసహాయ కార్యదర్శి శ్రీ రామ్ కృపాల్ చెప్పారు.

భారతచారిత్రిక పత్రాల పరిశీలక సంఘం తొలిసారి పరిశోధన, ప్రచురణ విభాగాల సంఘం 27 వ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ రామ్కృపాల్ పైవిధంగా చెప్పారు. ఈ సంఘం తరఫున గ్రంథాలను ప్రచురించాలని 20 సంవత్సరాలకిందట కార్యక్రమం నిర్ణయించారు. ఆ వ్యవహారాన్ని సమీక్ష చేయవలసినదిగా సంఘానికి శ్రీ రామ్ కృపాల్ విజ్ఞప్తిచేశారు. రాజకీయ చరిత్రతో పాటు, వివిధభారతం సాంఘిక, ఆర్థిక, పరిపాలనా నిర్వహణాంశాలకు దోహదమిచ్చే అంశాలకుకూడా సమీక్షలో ప్రాముఖ్యత మివ్వవలసినదిగా కోరారు. ప్రచురణపని మందకొడిగా జరుగుతున్నందుకు శ్రీ కృపాల్ విచారం ప్రకటించారు. ఫోర్టువిలియమ్-ఇండియా హౌస్ ఉత్తరప్రత్యుత్తరాలను 21 సంపుటాలుగా ప్రచురించాలని 1948 లో నిర్ణయించగా ఇంతవరకూ నాలుగు సంపుటాల ప్రచురణమాత్రమే జరిగింది. చిక్కులనేకంఉన్నా, ఈపని ఇంకా చాలాత్వరగా జరిగింద వచ్చునని శ్రీ రామ్కృపాల్ చెప్పారు.

## రాష్ట్ర రహదార్లను కేంద్రం తీసుకోదు

### లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: రాష్ట్రాలలో రహదార్లను జాతీయ రహదార్లని చెప్పి, కేంద్ర ప్రభుత్వం తీసుకోదు అని నౌకలమంత్రి శ్రీ రాజ్ బహదూర్ లోక్ సభలో తెలియజేశారు.

జాతీయ రహదార్లను 18800 మైళ్ళ నుంచి 15000 మైళ్ళ మేరకు పొడిగించాలని ఆలోచనలు వున్నాయని జాతీయ రహదార్లశాఖ తక్కిన అన్ని రహదార్ల విషయమూ రాష్ట్ర ప్రభుత్వాలే దూచుకోవలసి వుంటుందని గూడా ఆయన చెప్పారు.

## వెంకటరామన్నగూడెం పాఠశాల భవనం

### జిల్లా ప్రణాళికాశాఖాధికారిచే ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 28: ఇక్కడకు ఆరు మైళ్ళ దూరంలోయున్న వెంకటరామన్నగూడెంలో రు 9100 ఖర్చుతో నిర్మించిన 'హిందూ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల' భవనానికి నిన్న ప్రణాళిక శాఖాధికారి శ్రీ కె. దామోదరరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

భవన నిర్మాణానికి పల్లజర్ల జాతీయ విస్తరణసేవాకేంద్రంలు 6000 ఇచ్చింది. మిగతా రు 6100, స్థలం శ్రీ కోటగిరి వెంకటాధిపాద్రిరాయణం విరాళంగా యిచ్చారు.

భవన ప్రారంభోత్సవ సందర్భంలో డా॥ తేలిది సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సభ జరిగింది.

ప్రార్థనానంతరం సభాధ్యక్షుడు ప్రసంగిస్తూ, ఈనాడు జాతీయవిస్తరణ సేవాకేంద్రాల ద్వారా గ్రామీణులకు లభిస్తున్న ప్రోత్సాహాన్ని వివరించారు. మెట్టప్రాంతాలలో వైద్యసౌకర్యాలు లేవనీ, ప్రతిగ్రామంలోను ఆసుపత్రి ఏర్పాటుచేయడం సాధ్యంకాదుకాబట్టి 10 గ్రామాలు ఒక కేంద్రంగా యేర్పడి ఆసుపత్రిని యేర్పాటుచేసుకో వచ్చునని సూచించారు.

తాడేపల్లిగూడెంలో విద్యార్థులకు పద్మనాయక వెలమ సంఘం పేరిట వసతిగృహం నిర్మించాలని సంకల్పం ఉందేదనీ ఆసతికొలంలోనే ఈ సంకల్పం నెరవేర్చగలరని ఆశిస్తున్నామనీ చెప్పారు. ఇక్కడ ఒక కళాశాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైన ఉన్నదనీ, యిందుకు తాలూకాలోని దాతలు సహాయపడాలనీ విజ్ఞప్తిచేశారు.

ప్రణాళికా శాఖాధికారి మాట్లాడుతూ, రాజకీయంగా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా ఆర్థికంగా, సాంఘికంగా యింకా దేశాలతో పోల్చి చూస్తే చాల వెనుకబడి ఉన్నామనీ, అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపుకోవటం అవసరమనీ తెల్పారు. అభివృద్ధి పనులకు సహాయం లేనివారు శ్రమదానంచేసి తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు.

అభివృద్ధికేంద్రం అధికారి శ్రీ యస్. వి. ఆర్, నరసింహమూర్తికూడా ప్రసంగించారు.

ఈప్రాంతంలో పశువుల ఆస్పత్రి ఏర్పాటు కావలసిన స్థలాన్ని, భవన నిర్మాణానికి కావలసిన ధనాన్ని విరాళంగా ఇవ్వగలమని శ్రీ బోడిపూడి సర్వారాయుడు సభలో వెల్లడించారు. జిల్లా ప్రచారశాఖోద్యోగి శ్రీ యస్. గోపాలకృష్ణమూర్తిగారు నిర్మాణకార్యక్రమాలలో యువకులు పాల్గొనవలసిన అవసరాన్ని తెల్పారు. భవన నిర్మాణ సంఘం కార్యదర్శి శ్రీ కోటగిరి వారాయణరావు కార్యదర్శిని పరిక చదివారు. సాంఘిక విద్యాప్రచారకుడు శ్రీ యస్. రామ శేషగిరిరావు వందన సమర్పణం చేశారు.

(స్వ. వి.)

## అల్జీరియా సమస్య

### వివేచనోద్యమం నాయకుని అభిప్రాయం

హైదరాబాదు, సెప్టెంబరు 2: ఉత్తర అట్లాంటిక్ దేశాలనుంచి ముఖ్యంగా అమెరికానుంచి ఫ్రాన్సుకు ఆర్థిక సైనిక సహాయమే రాకపోతే, అల్జీరియా సమస్య చాలాకాలం కిందటనే పరిష్కారమై ఉండేదని అల్జీరియా జాతీయోద్యమం నాయకులలో ఒకరైన శ్రీ షెరీఫ్ గ్వెల్లల్ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

అల్జీరియన్ల జాతీయాశలను అణచివెయ్యడానికి ఉత్తర అట్లాంటిక్ కూటమి సైన్యాన్నీ, ఆయుధాలనీ అనుమతితో ఆ కూటమి సైన్యాలలో కొన్నింటిని వినియోగిస్తున్నారని శ్రీ గ్వెల్లల్ చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "అల్జీరియా జాతీయోద్యమాన్ని అణచివేసేందుకు ఇటీవలివరకూ ఫ్రాన్సుకు చాటుగా రు 6 కోట్ల 50 లక్షల డాలర్లదాకా అమెరికా ఇచ్చింది. సెనేటర్ కెన్నడీతోసహా అమెరికా ప్రజలూ, సెనేటర్లూ అందుకు అమెరికాను విమర్శించారు. కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టే పరిమితో దేశంలో ఉత్తర అట్లాంటిక్ కూటమి ఏర్పడితే, ఫ్రాన్సు అమెరికా బలవిధాలాన్ని కూడా ఆ కూటమి సమర్థిస్తోంది. అల్జీరియా జాతీయోద్యమాన్ని కావాలని ఒకపద్ధతిలో అపనిందలపాలు చెయ్యడం దౌర్జన్యంవంటి వాటికే ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలుదిగి ఉండకపోతే ఈ పాటికే అల్జీరియా స్వతంత్ర దేశం కావడమూ, ఆస్థితో ఫ్రాన్సు రాజీపడి ఊరుకోడమూ జరిగి ఉండేవి."

## వస్త్రవ్యాపారుల హర్తాళ్

పాలకొల్లు, ఆగస్టు 30: జాతీయ సమైక్యతకు భంగకరమైన శ్రీ పొంగాడ వెంకటాచారి గుప్త అధ్యక్షతన వస్త్రవ్యాపారుల సమావేశమై "ఆర్డినెన్సు" విధింపుకు నిరసన తెలిపారు. మొత్తమంతా హర్తాళు జరిగింది. జీవితావసరవస్తువుల పైన, బట్టలు, ఆహారపదార్థాలపైన ఆర్డినెన్సు విధించరాదని ప్రభుత్వానికి, పురపాలక సంఘాలకు విజ్ఞప్తిచేశారు. ఆర్డినెన్సు విధింపువల్ల పట్టణాలలో వ్యాపారం తగ్గిపోయి పల్లెలకు తరలిపోగలదని సూచించారు.

### భీమవరం

తాలూకా బట్టల వర్తకసంఘం 28 తేదీన సమావేశమై జంటనగరాల పాలక సంఘాల ఆర్డినెన్సు విధింపును ధైర్యంగా ఎదుర్కొనవలని నిశ్చయించారు. ఈ విధింపు వర్తకులకు, ప్రజలకు, కూడా చాలా అసౌకర్యం కలిగిస్తుందని హెచ్చరించారు.

### విజయనగరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బట్టలవర్తకులపై "ఆర్డినెన్సు" విధించాలని నిర్ణయించినందునా, ఈ నిర్ణయాన్ని అనుసరించి, హైదరాబాదు సికింద్రాబాదు జంట పురపాలక సంఘాలవారు ఈ పన్ను వసూలు తమనగరంలో ప్రవేశపెడుతూ అనులుపద్దుటకు తీర్మానించినందున తమ అసమ్మతి తెలియచేస్తూ విజయనగరంలోని వర్తకులంతా 28 వ బట్టల దుకాణాలు మూసివేశారు. వాణిజ్యమండలి కార్యాలయంలో బట్టల వర్తకులంతా సభ జరిపి మూతివంగా అమలు పరచనున్న "ఆర్డినెన్సు" వలన బట్టల వర్తకుల దెబ్బ తింటుందని అభిప్రాయం వెలిబుచ్చారు. వాణిజ్యమండలి ఉపాధ్యక్షులు శ్రీ బి. రామసింగ్, కార్యదర్శి శ్రీ వెల్సా శ్రీరామమూర్తి ప్రసంగించారు.

### యలమంచిలి

బట్టల వర్తకులు దుకాణాలు కట్టివేశారు. శ్రీ కట్టమూరు రామారావు అధ్యక్షతన సమావేశమై ఆర్డినెన్సు విధింపుతో పరిలింగా పెరగగలదని, కనుక రద్దుచేయాలని ప్రభుత్వానికి సూచించారు.

### చీరాల

28 తేదీన పూర్తి హర్తాళు జరిగింది. వివిధ వర్తక సంఘాల ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. శ్రీ కొత్తి వెంకటకృష్ణమ్మ అధ్యక్షత వహించారు. ఆర్డినెన్సు విధింపును విరమించుకోవాలని కోరుతూ తీర్మానించారు.

బాపట్ల, మహబూబ్ నగరులలో కూడా హర్తాళు చేశారు.

### మంగళగిరి

శ్రీ అందభిక్షం అధ్యక్షతన బట్టల వర్తకుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆర్డినెన్సు పన్నుకు ప్రభుత్వం అనుమతించుట అన్యాయమని, వెంటనే దానిని రద్దు చేయవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. హర్తాళు జరిగింది.

## అమెరికాపత్రికలో మొరార్జీగోష్టి

### రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: బ్రిటన్‌కు బయలుదేరబోయేముందు, అమెరికానుంచి వెలువడే, "టైమ్" అనే మాసపత్రిక విలేఖరితో శ్రీ మొరార్జీ జరిపిన గోష్ఠిని గూర్చి నేడు రాజ్యసభలో ప్రశ్నలు వచ్చాయి.

ఈ గోష్ఠి "టైమ్" పత్రిక సెప్టెంబరు 1 సంచికలో ప్రకటించింది. యీ గోష్ఠిలో శ్రీ మొరార్జీ భారతీయులను గూర్చి, ప్రధాన మంత్రినిగూర్చి కొన్ని తమ అభిప్రాయాలను వ్యక్తంచేసి వున్నారు. అని ఈ విధంగావున్నాయి.

భారతీయులు: "మాలో ఒక మహా చెడ్డ లక్షణంవుంది. మా సహచరులను మేమే విమర్శించుకుంటూ వుంటాము. అది కాక మేము పట్టి బలహీనులం. మనస్సుచేత, కాయంచేతగూడా పిరికివారము. రెండువేల సంవత్సరాల దాస్యంవల్ల, మా జాతిలో ధైర్యసాహసాలు అనేవి లేకుండా పోయినాయి. అందువల్ల మాకు ఇప్పుడు దేన్ని చూచినా భయమే. బ్రిటిషువాళ్ళ హయములో మేము పన్నులు ఎగగొట్టడం నేర్చుకున్నాము. కాస్త సాలను ఇష్టం వచ్చినట్లు ఉల్లంఘించడం నేర్చుకున్నాము. అబద్ధాలు చెప్పడంలో లాభం వున్నదని గూడా మాకు అప్పుడే తెలిసింది. అయితే ఇప్పుడు మాత్రం ప్రజలు ధైర్యంగా మాట్లాడ గలుగుతున్నారు."

శ్రీ నెహ్రూ: "మనుష్యులలో వుండే దోషాలు తొలగడం కష్టం. శ్రీ నెహ్రూ చిన్నప్పటినుంచీ, ఉన్నతంగా బ్రతికినవాడు. చిన్నప్పటినుంచీ ఆయన్ను అంతా పురుష సింహంగా చేస్తూ వచ్చారు. ఆయన ఏమి చేసినా, ఫరవాలేదు. తాను భారతదేశానికి అవసరం అనే భావం ఆయనలో ఏర్పడిపోయింది. వినయసంయుతమైన మేధాసంపత్తి గలవాడు కానీ తాత్వికంగా గర్విష్ఠి. భగవంతుడు అనే వాడిలో శ్రీ నెహ్రూకు విశ్వాసమే వుంటే, ఆ భగవంతుడు గాంధీ. కాస్త్రీయ మార్గంలోనే ప్రస్తుతం సమస్యకు ఎక్కువ."

శ్రీ మొరార్జీ పల్లడించిన ఈ భావాలపై కమ్యూనిస్టు పత్యుడు శ్రీ భూపేష్ గుప్తా "ఆయన ఇట్లా భారత ప్రజలను గురించి, ప్రధానమంత్రిని గురించి అసభ్యంగా మాట్లాడవచ్చా? ఏ ఆర్థిక మంత్రి అయినాసరే, వాషింగ్టన్‌కు ప్రయాణం పెట్టుకున్నప్పుడల్లా, ఇట్లా భారతప్రజలు అంటూ వుండవలసిందేనా! ఇది చాలా తీవ్రమైన విషయం. దీన్ని గూర్చి పర్యవసరగాలి" అనిఅన్నారు.

అధ్యక్షులు, జాకీర్ హుసేన్ [illegible] ఆ గోష్ఠిగురించి తనకు ఇస్తుందని [illegible] పత్యుడు:—కరాచీలో చర్చలు జరిపేదని, తాను దాన్ని ప్రభుత్వానికి [illegible] పెడుతుందని, పాకిస్తాన్ కానుపనిలో బాధ్యతగల పత్యులు కూడా పరుగుడంగా [illegible] అన్నారు.

# 200 గ్రామాలకు గోదావరి వరద ప్రమాదం

## 20 వేల ఎకరాలు జలమయం

భద్రాచలం, సెప్టెంబరు 1: భద్రాచలం, బూర్గంపాడు, తాలూకాలలో యీ ప్రాంతాలైన సుమారు 200 గ్రామాలకు వరదప్రమాదం సంభవించింది. మిగతాప్రాంతంతో ఈ గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. సుమారు 20 వేల ఎకరాలు జలమయమైనాయి. నేటిఉదయానికి ఇక్కడి గోదావరి నీటిమట్టం 68 అడుగులవరకు పెరిగింది.

శ్రీరామాలయంవరకు పట్టణంలో 16 అడుగుల లోతున నీరు నిలచింది. వెంకటాపురం, దుమ్మగూడెంనుంచి వార్తలు రాలేదు.

రాజమండ్రిలో గోదావరి నీటిమట్టం సంతెవద్ద నేటిఉదయం 59.5 అడుగులున్నది. భద్రాచలేశ్వరం ఆనకట్టపై 14.2 అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తున్నది. 1953 వరదలప్పుడు రాజమండ్రిలో 19 అడుగులవరకు మట్టం పెరిగింది.

## రైలువంతెనవద్ద 62 అడుగులు

రాజమండ్రి, సెప్టెంబరు 2: రైలు వంతెనవద్ద గోదావరి నీటిమట్టం నేటి ఉదయం 62 అడుగులవరకు పెరిగింది. భద్రాచలేశ్వరం ఆనకట్టపై 16.8 అడుగులున్నది. వచ్చే 24 గంటలలోను మరో 2 అడుగులు పెరగవచ్చునని అధికారులు భావిస్తున్నారు. పల్లపుప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకుంటున్నారు.

## "కడెం నది వరద తగ్గుతోంది"

### మరమ్మతులు జరుగుతున్నవి

హైదరాబాదు, సెప్టెంబరు 2: కడెంనదిలో వరదలు తగ్గుముఖం పట్టినవి. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన ఇంజనీరు (ప్రాజెక్టుపద్ద) మకాంచేసి గండ్లను పూడ్చించే పనీ, ప్రాజెక్టు మరమ్మతులూ జరిపిస్తున్నారు.

ఈప్రాజెక్టు కుడివైపున 1,500 అడుగులూ, ఎడమవైపున 350 అడుగులూ, పొడవున 40 అడుగుల లోతున గండ్లు పడినవి. కడెమ్ - లక్కచెటి పేట రహదారి దెబ్బతిన్నది. కడెమ్ చెరువులోని పొండవపురం, జారాయణపల్లి, మర్రిగూడెం గ్రామాలు కొట్టుకుపోయినవి. ఒక స్త్రీ శవం దొరికినది. వరద వచ్చేముందే ప్రజలను పశువులనూ సురక్షితస్థానాలకు చేరవేశారు. పొండవపురంలో 64, జారాయణపల్లిలో 60, మర్రిగూడెంలో 45 ఇండ్లూ దెబ్బతిన్నవి. కడెంపైగల వంతెనకూడా కొట్టుకుపోయినది. నిర్మల్ పన్ రహస్త్రా, మంచిర్యాల-బ్రహ్మపురి రహస్త్రా, ఆదిలాబాదు - నిర్మల్ రహస్త్రా దెబ్బతిన్నవి. కిందటివారంలో 40 దుక్కలవాన కురవడమే ఈ వరదలకు కారణం.

## సికింద్రాబాదులో సైకిల్ రిక్షాల ప్రారంభం

హైదరాబాదు, సెప్టెంబరు 1: సికింద్రాబాదు నగరంలో ఇవాళ్టినుంచీ సైకిల్ రిక్షాలు తిరగడం ప్రారంభమైనది. సికింద్రాబాదు నగరపాలక సంఘం సరిహద్దులలో ఇంతవరకు సైకిల్ రిక్షాలను నిషేధించారు. రిక్షాలు లాగివారూ ప్రజలూ చేసిన ఆందోళన ఫలితంగా సికింద్రాబాదు నగరంలో సైకిల్ రిక్షాలు తిరగడానికి ప్రభుత్వం మళ్ళీ అనుమతి ఇచ్చింది.

అయితే ఇంతవరకూ నగరంలో తిరగుతున్నట్టోంగాలాలకూ, రిక్షాల వారికీ సంఘర్షణ జరగకుండా నివారించేందుకు పోలీసులను పిలిపించవలసి వచ్చింది.

రిక్షాలకు అనుమతి ఇచ్చినందుకు ఆక్షేపణగా 200 మంది టోంగావాలాలు సల్లజండాలతో ఊరేగింపు జరిపారు. రిక్షాలువస్తే తమ జీవనభృతి తగ్గిపోతుందని టోంగావాలాల భయం.

హైదరాబాదు నగరంనుంచి 500 రిక్షాలు ఇవాళ్టి సికింద్రాబాదుకు వెళ్లినవి. ఈ ప్రారంభోత్సవ సభలో ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి తమ శుభాకాంక్షలను తెలియజేశారు. సికింద్రాబాదు నగరంలో రిక్షాల ప్రవేశ కార్యక్రమానికి భారత జాతీయ కాంగ్రెసు నాయకుడు, శాసనసభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి నాయకత్వం వహించారు.

# పాకిస్తాన్‌తో సంయుక్త ప్రకటనకు ఇంకా సిద్ధమే

## భారత ప్రతిపాదనకు కాలదోషం పట్టలేదని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: ఇప్పటికైనా పాకిస్తాన్‌తో కలసి సమష్టిగా విరుద్ధప్రకటన చేయడానికి భారతదేశం సిద్ధంగా ఉన్నదని ప్రధానమంత్రి నెహ్రూ ఇవాళ రాజ్యసభలో చెప్పారు.

పరస్పరం యుద్ధానికి దిగబోమంటూ సమష్టిగా ప్రకటించడానికి తను సిద్ధంగా ఉన్నానని ఇదివరలో భారతదేశం పాకిస్తాన్‌కు ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదన ఇంకా అట్లాగే ఉంది. అని నెహ్రూ అన్నారు.

ఈ ప్రతిపాదన ఇంకా ఎన్నాళ్ళపాటు ఉంటుంది అని ప్రశ్నించగా "ఇది శాశ్వతం సమష్టి ప్రకటనేగాదు. మా పై దాడి జరగనిది యుద్ధానికి దిగబోము అని ఎవరికివారు ఒప్పుకొనడం కూడా" అని ప్రధానమంత్రి జవాబు చెప్పారు.

"కాశ్మీర్ కాలవ నీటి తగాదాలను శేల్పుకు నేందుకు, భారతదేశంపై పాకిస్తాన్ యుద్ధానికి దిగదని పాక్ ప్రధాని శ్రీ ఫిరోజ్

# నిరుద్యోగ నివారణకు లఘు పరిశ్రమలు

## నగరపాలక సంఘంచే ఉపసంఘం ఏర్పాటు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 31: నగర పాలక సంఘం నిన్న మేయరు శ్రీ కె. కె. మునిరాజ్ అధ్యక్షతన సమావేశమై నగరంలో లఘు పరిశ్రమలను ఏర్పాటు చేయుటకు, దారిద్ర్యాన్ని నిరుద్యోగాన్ని ప్రోలుటకు ఒక ఉపసంఘం ఏర్పాటును ఆమోదించారు.

పురపాలక శాసనసంఘం ఈ ప్రతిపాదన చేస్తూ నగరజనాభా త్వరితగతిగా పెరిగిపోతోందనీ నిరుద్యోగ నివారణ కార్యాలను కొంతవరకు స్థానిక సంస్థలు కూడా వహించటం అవసరం అని అన్నారు.

నగరపాలక సంఘం నియమించిన ఉపసంఘంతో శ్రీయుతులు లక్ష్మీ నారాయణ్, తుగన్‌చంద్ వేదీ, జి. నారాయణ రెడ్డి, రంజిత్ సింగ్, గోపాల్ రావు సభ్యులుగా వున్నారు.

ఉపసంఘం ప్రవీణుల సహకారంతో నగరంలో ప్రారంభించదగిన చిన్న పరిశ్రమలుగూర్చి నగర పాలక సంఘానికి మూడు నెలల్లో నివేదిక అందజేస్తారు.

కట్నం నిరోధకచట్టమును అమలు జరిపేందుకు నేటి సమావేశంలో నగర పాలక సంఘం అనావృత్తి వ్యయం క్రింద రు. 10 వేలు, ఆ వృత్తివ్యయం క్రింద రు 34 వేల ఖర్చు అయ్యే ఒక పథకమునుకూడా ఆమోదించారు.

ప్రత్యేక సంఘాలను గూర్చి కార్యదర్శి నివేదికపై పరిశీలనను వచ్చే సమావేశానికి వాయిదా వేశారు.

రిటిజన్ ఫీటీషన్‌లు లేనివరకు పాత ప్రమాణాల్లోనే ఆస్తిపన్ను వసూలు చేయాలంటూ శ్రీ సయ్యిద్ అహమ్మద్ తెచ్చిన తీర్మానమును నగర పాలక సంఘం తిరస్కరించింది.

## శాంతి ప్రయోజనాలకు అణుశక్తి

### జెనీవాలో అంతర్జాతీయ ప్రదర్శన ప్రారంభం

జెనీవా, ఆగస్టు 31: శాంతిప్రయోజనాలకు అణుశక్తి ఎట్లా ఉపయోగపడేదీ తెలిపేందుకు, 20 రాజ్యాలు కలిసి ఏర్పాటుచేసిన ప్రదర్శనకు ఇవాళ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్‌షెల్ ప్రారంభోత్సవం చేశారు.

శాంతిప్రయోజనాలకు అణుశక్తి ఉపయోగకృషి ఎంత ముందుకుపాగిందీ యీ ప్రదర్శనవల్ల తెలుసుకోవచ్చునని శ్రీ హామర్ షెల్ చెప్పారు.

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి ఉపయోగం గురించి చర్చించేందుకు రేపు ద్వితీయ అంతర్జాతీయ మహాసభ ప్రారంభమవుతుంది. ఇందులో 66 రాజ్యాలకు చెందిన 800 మంది శాస్త్రజ్ఞులు పాల్గొంటారు. రెండు వారాల పాటు చర్చలు సాగుతాయి. ఈ మహాసభకు తోడుగా యీ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

'మానవజాతి సౌభాగ్యానికి అణువు ఏవిధంగా ఉపయోగపడుతున్నది యీ ప్రదర్శనవల్ల అణుశాస్త్రజ్ఞులు, ఇటు మామూలుజనం తేలికగా తెలుసుకోవచ్చు' అంటూ అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ టెలిఫోన్ ద్వారా శ్రీ హామర్ షెల్‌కు సందేశంపంపారు.

ఉదజనిబాంబు కన్నా శాంతిప్రయోజనాలకు ఉపయోగించే మిత్రం బ్రిటిష్, అమెరికన్, సోవియట్ శాస్త్రజ్ఞులు ఇంతమటుకూ సాధించిన పనిని యీ ప్రదర్శనలో మూడవచ్చు.

## విద్యార్థులకు రాజకీయాలు తగవు

### మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి హితవు

అనంతపురం, ఆగస్టు 30: విద్యార్థులు రాజకీయాలకుదూరంగా ఉండటం అవసరమనీ, దేశంలో ప్రజాస్వామ్యం చిరస్థాయిగా నిలిచేందుకు కృషిచేయవలసి వస్తున్నదనీ, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకునేందుకు, మీరు ప్రభుత్వం యందు, పెద్దలయందు విశ్వసనీయతలో మెలగాలనీ, ఆంతరంగిక శాఖా మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఈరోజు శ్రీ సాయిబాబా హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ హితవు చెప్పారు.

మంత్రి 28 వ తేదీన తిరుపతినుంచి ఇక్కడకు వచ్చారు. పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్, పురపాలక సంఘాధ్యక్షుడు స్వాగతం చెప్పారు. నాటి సాయంకాలము జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో పోలీసు వారికి శిక్షణ ఇచ్చేందుకు నెలకొల్పిన అంబర్ వర్గా కేంద్రానికి మంత్రి ప్రారంభోత్సవం జరిపారు. చిన్న ఉద్యోగులకు వచ్చు జీతములచాలదని ప్రభుత్వము గుర్తించి, వారికి భత్యాలు, విద్యా వైద్య సౌకర్యములు ఇస్తున్నదనీ, వారి వారి ఇళ్లలోని స్త్రీలు పిల్లలు పనిచేసి మరికొంత ఆదాయం చేకూర్చుకోవటం అవసరమనీ, ఇందుకు వర్గా తోడ్పడగలదనీ ఆయన అన్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మహమ్మద్ అలీ శ్రీ రంగారెడ్డికి స్వాగతం చెప్పి ఈ కేంద్రంలో దఫాకు 8రు నుండికి శిక్షణ లభిస్తుందని తెల్పారు. డిప్యూటి సూపరింటెండెంట్ శ్రీ కృష్ణన్ వందన సమర్పణ చేశారు. 29వ తేదీన మంత్రి లేపాక్షి మొదలైన గ్రామాలలో పర్యటించారు. ఈ వేళ శ్రీ సాయిబాబా హయ్యర్ సెకండరీ పాఠశాలను సందర్శించారు. పాఠశాల మేనేజరు శ్రీ యస్. ఆదినారాయణ రావు మంత్రికి స్వాగతం చెప్పి పాఠశాల చూపారు. శ్రీ యం. లక్ష్మీనారాయణరావు అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ ఆదినారాయణరావు తమ ఉపన్యాసంలో శ్రీ రంగారెడ్డి స్వాతంత్ర్యోద్యమంలోను, విశాలాంధ్ర ఉద్యమంలోను నిర్వహించిన పాత్రను నిర్వహించారు. పాఠశాలకు ఆనుకొని పోలీసుశాఖస్వాధీనంలో ఉన్న స్థలాన్ని పాఠశాల ఆటస్థలమునకు ఇప్పించవలసినదిగా మంత్రిని కోరారు. ఇందుకు పోలీసు వారికి ఆక్షేపణ లేకపోతే ఇప్పించుతుని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ భీమసేనరావు వందన సమర్పణం చేశారు. (స్వ. వి.)

మెక్సికోలో అంతర్జాతీయ వ్యవసాయార్థిక మహాసభకు వచ్చిన బ్రెజిల్ ప్రతినిధులు-గనదలు వ్యవసాయ క్షేత్రంవద్ద

మెక్సికోలో జరుగుతున్న అంతర్జాతీయ వ్యవసాయార్థిక శాస్త్రవేత్తల మహాసభలో-జాన్ పెర్కిన్‌సన్ (అమెరికా ప్రతినిధి—ప్రసంగిస్తున్నవారు), శ్రీ ఎల్ జహార్ స్ట్ (అధ్యక్షుడు), శ్రీ యం. థామస్ (ఉపాధ్యక్షుడు)



పశ్చిమ ఆసియాపై జరిగిన సమితి అవసర సమావేశంలో అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, సమితి కార్యదర్శి డాగ్ హామర్ షెల్డు.

## కొత్తగా కట్టే మూడు ఉక్కుమిల్లుల్లో 59 ఆఖరుకల్లా పని మొదలు

### రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో ఇంతవరకు జరిగిన పనినిబట్టి చూస్తే 1958 డిసెంబరు ఆఖరుకల్లా అక్కడ మొదటి యంత్రపు కొలిమి (బ్లాస్ట్ ఫర్నేస్) సిద్ధమవుతుందని, దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీలోకూడా మొదటి యంత్రపు కొలిమి 1959 అక్టోబర్ నాటికి పని ప్రారంభిస్తుందని భిలాయ్ లో లోకోక్రోవెన్ వచ్చే డిసెంబరు నాటికి పని మొదలుపెడుతుందని, ఇవాళ రాజ్యసభలో ఉక్కు, గనులు, ఖనిజతైలాల వ్యవహారాలు చూచే మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ చెప్పారు.

ధూళేకుప అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఈ మూడు ఉక్కుమిల్లుల నిర్మాణంలో ఇంతవరకూ జరిగిన పనిని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

రూర్కెలా ఫ్యాక్టరీలో రెండవ యంత్రపు కొలిమి 1959 ఆగస్టునాటికి, మూడవది 59 నవంబరునాటికి సిద్ధమవుతాయి. బ్లూమింగ్, స్లాబింగ్ మిల్లుపనులతో మూడు నెలలు ఆలస్యమవుతుంది. నేట్ మిల్లు, స్ట్రిప్ మిల్లు, కోల్డ్ రోలింగ్ మిల్లు-ఇవి 1960 నాటికి తయారవుతాయి. భిలాయ్ ఫ్యాక్టరీలో రెండవ, మూడవ యంత్రపు మిల్లులు 1959 ఏప్రిల్ జూన్‌నాటికి సిద్ధమవుతాయి. 59 అక్టోబరునాటికి తతిమ్మా కొలిమలు బ్లూమింగ్ మిల్లు, స్ట్రక్చరల్ మిల్లు తయారవుతాయి. దుర్గాపూర్‌లో ఇంతవరకు జరిగిన పనిచూస్తే, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం అనుకున్న ప్రకారం 59 అక్టోబరుకల్లా పనిపూర్తిఅవుతుందని అనిపిస్తున్నది. ఈ ఫ్యాక్టరీలో కోలింగ్ మిల్లులతో సహా, మూడవ యంత్రపు కొలిమి 1961 ఏప్రిల్ ఆఖరుకు పూర్తి అవుతుంది" అని సర్దార్ స్వరణ్ సింగ్ చెప్పారు.

ఈ ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణంలో ఎదుర్కొనవలసి వచ్చిన ఇబ్బందులను వివరించారు. రూర్కెలా ప్రాంతంలో ఊహించినదానికన్నా ఎక్కువగానే రాతి నేలతగిలిందని, ఇటువంటి ఫ్యాక్టరీల నిర్మాణం మనదేశానికి కొత్తకావడంచేత, రూర్కెలాలోనూ భిలాయ్‌లోనూకూడా తగిన కంట్రాక్టర్లుదొరకక ఇబ్బంది పడవలసి వచ్చిందని, జాన్ జూలైలో రేవు కార్మికుల సమ్మె మూలంకన్నా అతిగా వర్షాలు కురవడం వీటివల్లకూడా పని ఆలస్యమైందని ఆయన చెప్పారు.

## సమ్మె నిర్ణయం వాయిదా

### మంత్రితో సమాలోచనల ఫలితం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: దేశంలోని నూనెకర్మాగారాలలోని కార్మికులందరూ ఈ నెల 8వ తారీఖు అర్ధరాత్రి నుండి ఒక రోజు సమ్మె చెయ్యాలని లోగడ చేసిన నిర్ణయాన్ని అఖిల భారత పెట్రోల్ కర్మాగారాల కార్మికుల సమాఖ్య తాత్కాలికంగా వాయిదా వేసుకున్నది. ఈ సమాఖ్య తరఫున ఒక రాయబారవర్గం కేంద్రప్రభుత్వ కార్మికశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను కలుసుకొని ఈ కార్మికుల కోరికల పరిశీలనకు "ట్రిబ్యునల్"ను ఏర్పాటు చేయవలసినదిగా విజ్ఞప్తి చేసింది. సమ్మెసంకల్పాన్ని విరమించుకోవలసినదిగా శ్రీ నందా సలహా చెప్పారు. వివాదం పరిష్కారానికి ఆయన యత్నిస్తున్నారు. "ట్రిబ్యునల్"ను ఏర్పాటుచేసే సంగతిని భారతప్రభుత్వం పరిశీలిస్తోంది. కనుక ఒక రోజు లాంఛన సమ్మె ఉద్దేశాన్ని ప్రస్తుతానికి విరమించడం జరిగిందని సమాఖ్య ప్రకటించింది.

## సుప్రీం కోర్టులో అప్పీలుకు అనుమతి

అలహాబాదు, సెప్టెంబరు 1 రాష్ట్ర విధాన సభ ఎన్నికలో 'ప్రజాసోషలిస్టు పక్షం అధ్యక్షుడు శ్రీ గోవిందే జారాయణ్ తివారీ గెలుపొందిన ఎన్నిక చెల్లదని దాఖలుచేసిన ఎన్నికల దరఖాస్తుపై వచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టులో అప్పీలు చెయ్యడానికి ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దతుర్భుజ్ శర్మకు అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తులు శ్రీయుతులు వి. భార్గవ, శాస్త్రి గారలు అనుమతి ఇచ్చారు.

జలాయన్ నియోజకవర్గం నుంచి విధాన సభకు శ్రీ తివారీతో శ్రీ శర్మ పోటీ చేసి ఓడిపోయినారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఆహార పరిస్థితి

### ప్రజాసోషలిస్టుల సత్యాగ్రహ సన్నాహం

లక్నో, ఆగస్టు 31: సెప్టెంబరు 5 నుంచి ప్రజాసోషలిస్టు పార్టీవారు ఉత్తరప్రదేశ్‌లో సత్యాగ్రహాన్ని ప్రారంభిస్తున్నారు.

ఈ సత్యాగ్రహం అందు దేవరియా, ఆజంఘర్, బారియా, ఘాజీపూర్ జిల్లాల్లో ప్రారంభం అవుతుందని, ప్రభుత్వం వారి ధాన్యపు గిడ్డంగులమీద దాడులరూపంలోను, నిల్వలు పోస్తున్న వరకుల ఇళ్లపై పికెటింగు రూపంలోను, రెండువిధాలుగా ఇది సాగుతుందని రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ముకుత్ బిహారీ లాల్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

సత్యాగ్రహం ప్రారంభం అయ్యేముందు, ఆయా జిల్లాల అధికారులకు, ఫలానా విధంగా సత్యాగ్రహం జరుగుతుందని తెలియజేయబడుతుందనికూడా ఆయన చెప్పారు.

ఈ సత్యాగ్రహం ఎంతకాలం సాగుతుందని అడిగా రాష్ట్రంలో ఆహార పరిస్థితి బాగుపడేంతవరకు సాగుతుందని శ్రీ లాల్ తెలియజేశారు.

## విదేశాలలో భీమా వ్యాపారం

### జాతీయ బీమాసంస్థ అధ్యక్షుని ప్రసంగం

బొంబాయి, ఆగస్టు 31: జాతీయ బీమాసంస్థ వ్యాపారాన్నిగూర్చి పట్టించుకుని పనిచెయ్యడానికి సమర్థుల కేంద్రీయ విభాగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదని ఆ సంస్థఅధ్యక్షుడు శ్రీ పి. ఏ. గోపాలకృష్ణన్ అన్నారు.

విదేశాలలో భీమా వ్యాపారాన్ని పెంపొందించడానికి కొన్ని పనులు చేస్తున్నామని, ప్రస్తుతం ఆ దేశాలలో కొట్టవచ్చే వ్యాపారం జరుగుతోందని, దీన్ని ఇంకా అభివృద్ధి చేయవలసి వున్నదని ఆయన చెప్పారు.

భీమాసంస్థ ఆర్థికపరిస్థితులు బాగా వున్నాయన్నారు.

## దక్షిణాఫ్రికా జాతీయపక్షం

### కొత్తనాయకుని ఎన్నికలో ప్రతిష్టంభన

కేప్‌టౌన్, సెప్టెంబరు 1: శ్రీ స్ట్రీడం స్థానే కొత్తనాయకుని ఎన్నిక పోలదర్శన దక్షిణాఫ్రికాలో కార్యం చేస్తున్న జాతీయపక్షంలో ఏర్పడిన ప్రతిష్టంభన రేపు పార్లమెంటరీ అధికారవర్గం సమావేశం అయినప్పుడు తేలిపోవచ్చును.

ముగ్గురు మంత్రులు శ్రీ ఫ్రాన్సిస్ స్వార్టు, డాక్టరు ఎడ్వర్డ్ డోంగే, డాక్టరు హాన్ స్ట్రిక్ పరిపక్వత అధ్యక్షుడవటానికి అభ్యర్థులుగా వున్నారు.

మొదట్లో శ్రీ స్వార్టు పోటీలేకుండా ఎన్నిక అవుతారనుకున్నారు. కాని ఆఖరు క్షణంలో శ్రీ ఐసెన్‌హార్టు అనుచరులు తిరుగుబాటుతో శ్రీ డోంగే కూడా రంగంలో నిలచి పరిస్థితి మరింత ఆసక్తిగా అయింది.

## లంచాలు పట్టిన ఉద్యోగులకు శిక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 31: లంచాలు పట్టినందుకుగాను పశ్చిమ రైల్వేకు చెందిన ఒక ఉద్యోగికి 2 ఏళ్ళ కఠిన శిక్ష, న్యూఢిల్లీకి చెందిన ఒకఆదాయపు పన్ను శాఖ కాలాకు ఇన్‌స్పెక్టరుకు ఒక ఏడాదిపాటు కఠినశిక్ష విధించారు.

ఉద్యోగార్థి అయిన ఒక వ్యక్తినుండి 100 రూపాయలు లంచం పుచ్చుకున్న ఆ రైల్వే ఉద్యోగికి కఠినశిక్షతో పాటు 800 రూపాయలు జరిమానా పడింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో 8 నెలలపాటు కఠిన కారాగారశిక్ష అనుభవించవలసి ఉంటుంది.

ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టరు ఒక వ్యాపారస్తుని వద్దనుండి తిరిగి, తన బంధువులకు లంచాలు పుచ్చుకున్నాడు. ఇతనికి కారాగార శిక్షతో పాటు 500 రూపాయలు జరిమానా పడింది. బంధువులకు 8 నెలల కఠినశిక్ష 100 రూపాయలు జరిమానా విధించారు.

## విద్యార్థుల సమితి ప్రారంభోత్సవం

అనంతపురంలో భారత విద్యార్థుల సమితి (బళ్లారి) వారిశాఖకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో రాష్ట్రేంద్ర పురపాలకోన్నత పాఠశాలలో పురపాలకాధ్యక్షులు శ్రీ మేడ సుబ్బయ్యగారి అధ్యక్షతన ఒక సభ ఏర్పాటైంది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కె. నీతుమాధవన్ సమితి ప్రధానాశయములు తెలుపుచు దేశక్షేమంపై విద్యార్థులు బాధ్యత వహించాలని, రామరాజ్యం గ్రామరాజ్యం ద్వారానే సాధ్యపడగలదని, అందులో విద్యార్థులకు కొంత బాధ్యత గలదని చెప్పారు. అనంతరం శ్రీ మేడ సుబ్బయ్యగారు ఉపన్యసిస్తూ సమితి ఆశయాలకు అభినందనీయం సభ్యులు బాపూజీ సూత్రముల మరువరాదని బాపూజీ దశ సూత్రములను తెలిపిరి. తరువాత ఉపన్యాసకులు విద్వాన్ శ్రీ వెంకటాచలంగారు స్వాతంత్ర్యం సమరాన్నిగూర్చి ఉపన్యసిస్తూ విద్యార్థులతో బాటు సేవకూడ అవసరమని, అందుగూర్చి తీసుకొనవలసిన జాగ్రత్తలను తెలిపిరి.

## వచ్చే రెండు సంవత్సరాలూ ఆర్థికంగా కటకటలు

### మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 1: రెండవ పంచవర్ష ప్రణాళిక పనులకు పెట్టుబడి సమకూర్చడంలో వచ్చే రెండు సంవత్సరాలూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా కటకటపడవలసి వస్తుందని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

యునైటెడ్ కమ్యూనిస్టు బ్యాంకు హైదరాబాదుశాఖ కార్యాలయానికి ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ యేడు సేకరించిన ఋణానికి విరివిగా డబ్బు ఇచ్చినందుకు మంత్రి కృతజ్ఞత చెప్పి ఇకముందు ఇంకా ఎక్కువగా బ్యాంకులు సహకరించవని ఆశిస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వవలసిన అప్పులు వసూలు సందర్భాలలో తొందరచేయమని అవసరమైతే తాత్కాలికంగా వసూలును నిలిపేస్తామని కేంద్ర మంత్రులు చెప్పారని అయినా కేంద్ర ప్రభుత్వం ఇంకా కొంచెం ఎక్కువ సానుభూతితో వ్యవహరిస్తే తప్ప ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాక మిగతా రాష్ట్రాలు కూడా ఇబ్బంది పడవలసి వస్తుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సంతవరకూ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం ఎక్కువ చేయడానికి చేయగలిగినదంతా చేశాము. ఇదివరకటి ఆర్థిక మంత్రి డాక్టరు వెజవాడ గోపాలరెడ్డి కృషి ఫలితంగా రాష్ట్రం ఆదాయం రు 86 కోట్లనుంచి రు 68 కోటలకు పెరిగింది. వచ్చేయేడు ఇంకా పెరుగుతుంది. అంటే కేవలం కేంద్రం మీదనే ఆధారపడక చేయగలిగినదంతా మనం చేశామన్నమాట. రెండవ పంచవర్ష ప్రణాళిక పథకాలుకూడా రాష్ట్రంలో బాగానే అమలు జరిగినవి. మొత్తంమీద ప్రజలందరు సహకరించినందువలనే ఇంతపని జరిగింది."

గుడివాడతాలూకా కూరాడ గ్రామ పంచాయితీకి ఎన్నికలు పూర్తిఅయినవి. ఎన్నికైనవారు: శ్రీయుతులు కూరాడ రామచంద్రరావు, కాయిన కోటేశ్వరరావు, మేకూరు శ్రీబ్రహ్మ, మహాపెద్ది తారయ్య, డి. వెంకటేసు (హరిజన్) పంచాలు పోములు, కేవం సీతారామయ్యగార్లు, ఒక హరిజనుడు ప్రస్తుతానికి అపు చెయాలియున్నది.

## అల్పసంఖ్యాకులకు సమాన హోదా

### కృష్ణమీనన్ ప్రకటన

కాలికట్, ఆగస్టు 31: మనదేశం, మన మత ప్రజాస్వామ్యం [illegible] విధుయాన్ని [illegible] ఉన్నదనీ, అల్పసంఖ్యాకులు, యిరుకు పాయలో [illegible] ఉండటం [illegible] రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ చెప్పారు.

విద్యార్థి సంఘాలను ఉపాధ్యాయుల సహాయంతో కాకుండా స్వశక్తితోనే నడుపుకోవాలని తాను భావిస్తున్నట్లు, భరూచ్ కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీమీనన్ తెలిపారు.

బహుశాలం, విదేశీ పాలనపట్ల సైన్య విముక్తిని విస్మరించరాదంటూ, 11 సంవత్సరాల క్రితమే మనకు స్వతంత్రం లభించిందన్నారు.

అంతా సమైక్యభావంతో కృషిచేస్తేనే తప్ప, జాతీయ ఐక్యతను సాధించలేమని రక్షణమంత్రి తెలియజేశారు.

## ఐస్‌లాండ్ కోస్తాలో రష్యన్ జలాంతర్గాములు

లండన్, సెప్టెంబరు 1: ఐస్‌లాండ్ కోస్తాలో చేపలు పట్టడానికి వచ్చిన బ్రిటిషు పడవలకు సమీపాన రష్యన్ జలాంతర్గాములు ప్రత్యక్షమయ్యాయని 'డెయిలీ స్కెచ్' పత్రిక ఇవాళ ప్రకటించింది.

12 మైళ్ళదాకా సముద్రతీరం మీదనే వుంటూ ఐస్‌లాండ్ కొత్తగా ఏర్పాటు చేసుకొన్న హద్దులలోపల బ్రిటిషు చేపలు పడవలు ఉన్నాయి. ఈ హద్దును బ్రిటిషు ప్రభుత్వం గుర్తించలేదు.

"శత్రువులోపం సముద్రంలో విహరించే మా జలాంతర్గాములు ఈ ప్రాంతానికి రావచ్చునన్న సంగతి అందరికీ తెలిసినదే. అయితే ఐస్‌లాండ్ ప్రాంతంలో ఇప్పుడుఉన్నాయో లేదో చెప్పలేనని సోవియట్ రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు ఈ పత్రిక విలేకరితో అన్నారట.

## చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ స్టేటుపోర్టు ఆఫీసరు, కాకినాడ, గారికి 7-10-58 న తారీఖున సాయంకాలము 8 గంటల వరకు ఈ దిగువ నుదహరించిన పనులకుగాను తీసుకొనబడును. టెండరు డాక్యుమెంటు ధర భాగము పైని ఈ దిగువ నుదహరించిన ఖరీదు చెల్లించి 5-9-58 నుండి 4-10-58 తేదీ వరకు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

| వరుస నెం. | పనిపేరు. | అస్సెస్డ్ వేల్యూ [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|---|
| 1. | ప్రొవైడింగ్ డస్టు కేస్ పర్చేస్ టుది పోర్టు కోడు ఎట్ కుచిలీపట్నము. | రూ. 10.20 (పది రూపాయల ఇరువది పయసా పైసలు) | రూ. 700/- | నిల్ |
| 2. | రిపెర్స్ టు కెశాల్ బోటు వార్ఫు ఎట్ కాకినాడ. | రూ. 11.22 (పద కొండు రూపాయల ఇరువది రెండు పైసా పైసా | రూ. 800/- | రూ. 800/. |
| 3. | రిపైర్స్ అండ్ రీప్లేసుమెంటు ఆఫ్ టింబరు కెట్టీస్ "కవ సర్కిలన్ ఆఫ్ టూ ఎడిషనల్ వార్ఫస్" ఎట్ ది పోర్టుఆఫ్ కాకినాడ | రూ. 17.84 (పది హేడు రూపాయల డెబ్బది నాలుగు పయసా పైసలు) | రూ. 4 250/- | రూ. 4250/. |

స్టేటుపోర్టు ఆఫీసు, ఆంధ్రప్రదేశ్, కాకినాడ, తేది. 27-8-58.

ఎల్. టి. ఎట్టీ, స్టేటుపోర్టు ఆఫీసరు.


సొగసైన పద్మిన, భారత ప్రొడక్షన్సు వారి "విక్రమాదిత్యన్" చిత్రములో తార

పద్మిని కుప్పుట్టి

దేహకాంతి

మీకున్నూ కలుగును!

ఎద్మిని, ఉత్తమ నర్తకి, నటిమణిగానే గాక సౌందర్యమునకున్నూ భారత దేశమంతటా ప్రశంసనీయురాలై యున్నది. సర్వ సౌష్ఠవమైన చర్మము, పద్మిన వంటి సురూప వతులైన సినిమా తారలకైనట్లే మీకున్నూ గొప్ప సొత్తు. అందు చేతనే, సినిమా తారలు చేయుచున్నట్లు — లక్స్ టాయిలెట్ సబ్బుతో మీ చర్మమును పోషించు కోవలెను. ఇది సొగసైన పద్మిని సూచన: "చర్మ సౌందర్యమును కాపాడు కొనుటకు, నేను వాడుచున్నట్టి శుద్ధమైన, తెల్లని, సబ్బుకంటె అతిసౌమ్యమైనది ఇంకేదీలేదు...అది లక్స్ టాయిలెట్ సబ్బు పద్మిని లక్స్ సబ్బుయొక్క మిగడవంటి సురగకు, మనోహరమైన పరిమళమునకు అనంద పరవశురాలౌ తుంది. మీరున్నూ అట్లే అనంద పరవశులగుదురు — లక్సును నేడే వాడి చూడండి!

శుద్ధమైన, తెల్లని

లక్స్ టాయిలెట్ సబ్బు




సినిమా తారలకు సౌందర్యము నిచ్చు సబ్బు


Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.